జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | గురువారం 4 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :169 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# జీవన విధానంలో యోగాంధ్ర

**14 రోజులపాటు రాష్ట్రంలో కార్యక్రమాలు: సీఎం చంద్రబాబు**

**యోగాంధ్ర 2026 కార్యక్రమం సైతం కోటి మందికి తగ్గకుండా చేయాలని నిర్ణయించిన సీఎం**

**ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్ యోగా ఫర్ హెల్తీ ఏజ్ అని వెల్లడించిన చంద్రబాబు**

**అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ సాధనమన్న సీఎం**

**"ప్రతీ ఒక్కరూ నిత్య సాధనంగా యోగాను అవలంబించాలి.**

**అమరావతి**

ప్రజలు వైఎస్సార్సీపీ గుర్తింపు రద్దు చేసే రోజు దగ్గరలోనే ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమం అడ్డుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. యోగాంధ్రను జీవన విధానంలో భాగం చేసేందుకు ప్రతీఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది "యోగాంధ్ర ఫర్ హెల్తీ ఏజింగ్" థీమ్‌తో కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ఈ నెల 7 నుంచి 21 వరకూ 14 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాన కార్యక్రమం అమరావతి వేదికగా కృష్ణానది ఒడ్డున పశ్చిమ బైపాస్‌ను 25 వేల మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్ర 2026కు ప్రజా చైతన్యం, ప్రజా సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ సాధనమన్నారు. పాఠశాల నుంచీ స్వర్ణ వార్డు వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అమరావతి అందాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి చాటుతామని వివరించారు. రాష్ట్రంలో 10 లక్షల మంది యోగా సాధకుల్ని తయారు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 21 వ్యాధులకు యోగాసనాల వీడియోలను ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించారన్న ఆయన, సోషల్ మీడియాలో ఈ వీడియోలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సందేహాలకు సంబంధించి 8142404888 కాల్ సెంటర్ ద్వారా సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. సంజీవిని పథకంలో యోగాను అనుసంధానం చేస్తామన్నారు. ధ్వంసం గొడ్డలి పార్టీ విధానమని చంద్రబాబు మండిపడ్డారు. బ్రిడ్జి స్పోర్ట్స్ పై కనీస అవగాహన లేకుండా గొడ్డలి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరుంది, పేపర్ ఉంది, పేటీఎమ్ బ్యాచ్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డీఎస్సీపై విషప్రచారంతో యువతలో గందరగోళం సృష్టించే యత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ అభివృద్ధి కార్యక్రమంపైనైనా విధ్వంసం మాదిరి చిల్లులు పెడతామంటే కుదరదన్నారు. తెలంగాణలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమం అడ్డుకోవడం సరికాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి ప్రజల్లో చైతన్యం తీసుకురావటం తప్ప - మిగతా3లో



## విద్యార్థులకు గుడ్‌న్యూస్

- వాళ్లందరికీ రూ.10 లక్షలు
- తొలి కేబినెట్‌లో సీఎం సంచలన నిర్ణయాలు!
- డీకే శివకుమార్ నాయకత్వంలో తొలి మంత్రివర్గ సమావేశం
- కీలక ప్రకటనలు చేసిన కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్!

# గ్రహణం పట్టిన రోడ్లకు మహర్ధశ



- వైసీపీ హయాంలో రోడ్లు సరిగా లేక ఐదేళ్లూ నరకం చూసిన ప్రజలు
- రోడ్లను బాగు చేసేందుకు రూ. 861 కోట్లు ఖర్చు
- మరో రూ. 2,500 కోట్లు కేటాయింపు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**అమరావతి**

వైసీపీ హయాంలో ఐదేళ్లూ గ్రహణం పట్టిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మహర్ధశ కల్పించినట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనారన్‌రెడ్డి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 5 ఏళ్ల పాటు రాష్ట్రంలో రోడ్లకు గ్రహణం పట్టింది.. దీంతో గుంతల -- గోతుల రహదారులతో ప్రజలు నరకయాతన అనుభవించారు. మెరుగైన రహదారుల నిర్మాణం పారిశ్రామిక ప్రగతితో పాటు, సమగ్రాభివద్ధి, పెట్టుబడుల - మిగతా3లో

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం.



- ఆదివాసీల హక్కులను హరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ యత్నిస్తున్నాయ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు గిరిజనుల పట్ల వ్యతిరేక మనస్తత్వం ఉంది
- గిరిజనుల ప్రాణాధారమైన జల్, జంగల్, జమీన్ హక్కులను హరిచేందుకు ఆ రెండు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు



## 'సెక్షన్ 301' విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

- అమెరికా టారిఫ్‌ల ప్రతిపాదనల వేళ భారత్
- వెట్టిచాకిరి నిర్మూలనలో విఫలమైన 60 దేశాలపై అదనపు సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదన
- దీనిపై స్పందించిన భారత్
- సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నామని వెల్లడి

## విమానయాన రంగానికి ప్యాకేజీ

- రహదారులకు భారీగా నిధులు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- రవాణా రంగం బలోపేతానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 24,249 కోట్ల పెట్టుబడితో 4 ప్రధాన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



# విద్వేషాలకు ముగింపు పలకాలి

- అభివృద్ధి గురించి ఆలోచించకుండా విద్వేషాలు రెచ్చగొడుతున్నారు: పవన్
- పొట్టి శ్రీరాములు విగ్రహానికి పవన్‌కల్యాణ్ పుష్పాంజలి
- ఆ మహనీయుని బలిదానం కారణంగా ఏపీకి ఉనికి ఏర్పడింది
- వైఎస్సార్సీపీ వచ్చాక రాజకీయాల్లో కులదూషణలు మరింత పెరిగాయని విమర్శ



**అమరావతి**

భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడేందుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానుభావులను కుల చట్రాల్లో బంధించటం బాధాకరమని డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇప్పటికీ 'తెలంగాణ' అనే భావోద్వేగం ఉందని మన రాష్ట్రంలో మాత్రం ఇంకా కులం పరిధిలోనే ఉండిపోయామని తన ఆవేదనను వెలిబుచ్చారు. అమరావతిలోని పొట్టి శ్రీరాములు స్మృతివనం సందర్శించి ఆయన విగ్రహానికి పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమ పార్టీ తరపున - మిగతా3లో

# విమానయాన రంగానికి ప్యాకేజీ

రవాణా రంగం బలోపేతానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 24,249 కోట్ల పెట్టుబడితో 4 ప్రధాన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో తెలంగాణకు చెందిన చీఎ-63, చీఎ-563 జాతీయ రహదారుల విస్తరణకు ఆమోదం దక్కింది. ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా కనెక్టివిటీని మెరుగుపరచడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, సరకు రవాణా సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ నాలుగు ప్రధాన రహదారి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. వీటి ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని చెప్పారు. అలాగే, దిల్లీలో పాత ట్రక్కులు, బస్సులు తొలగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పాత బస్సుల స్థానంలో బీఎస్ 6, ఈవీ వాహనాలు తేవాలని నిర్ణయించినట్టు చెప్పారు. కొత్త వాహనాల కోసం 5,041 కోట్ల విడుదలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు వివరించారు. బుధవారం ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

"దిల్లీ, ఎన్సీఆర్?లో నడుస్తున్న పాత ట్రక్కులు, బస్సుల స్థానంలో కొత్త వాటిని తీసుకురావడానికి ఉద్దేశించిన రూ. 5,041 కోట్ల పథకాన్ని కేబినెట్ ఆమోదించింది. దిల్లీ కాలుష్యాన్ని అదుపులోకి తీసుకురావడానికి ఇటీవల అనేక చర్యలు తీసుకున్నారు. పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కల పెంపకం, ఎలక్ట్రిక్ వాహనాల వాడకం, ఛార్జింగ్ మౌలిక



సదుపాయాల కల్పన, ఇంకా ఇలాంటి అనేక ఇతర చర్యలపై ప్రధానంగా దృష్టి సారించారు. అందువల్ల, పాత వాహనాల స్థానంలో ఆధునిక, తక్కువ ఉద్గారాలు వెలువరించే బీఎస్6, సీఎన్జీ, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టడానికి ఒక పథకాన్ని రూపొందించారు. ప్రత్యేకంగా, ఇది పాత ట్రక్కులు, బస్సుల స్థానంలో కొత్త వాటిని తీసుకురావడంపై దృష్టి పెడుతుంది. ఇది చాలా మంచి పథకం, ఎందుకంటే ఇది ప్రజలు తమ పాత ట్రక్కులు, బస్సులను మార్చుకోవడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుంది."

**'పాత వాహనాలను తప్పనిసరిగా స్క్రాప్? చేయాలి'**

అయితే, ఈ పథకం అమలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని వెల్లడించారు. కేంద్ర కేబినెట్ కార్యదర్శి అధ్యక్షతన ఉన్న ఉన్నతస్థాయి కమిటీ ఈ పథకాన్ని పర్యవేక్షిస్తుందని చెప్పారు. మరోవైపు, దీూ-××× లేదా అంతకంటే పాత వాహనాలను తప్పనిసరిగా స్క్రాప్ చేయాలని అశ్వినీ వైష్ణవ్? సూచించారు. "దీూ-×ఎ వాహనాలను స్క్రాప్ చేయవచ్చు లేదా చీజ= వెలుపల అమ్ముకోవచ్చు. కొత్తగా కొనుగోలు చేసే వాహనం దీూ-ఎ× లేదా ఎలక్ట్రిక్ వాహనం కావాలి. దిల్లీలో ఈ పథకం కింద కొనుగోలు చేసే లైట్ గూడ్స్ వాహనాలు తప్పనిసరిగా ఎలక్ట్రిక్ కావాలి. బస్సులు దీూ-ఎ× సీఎన్జీ లేదా ఎలక్ట్రిక్ మాత్రమే ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద రుణాలపై 5 సంవత్సరాల పాటు 5శాతం వడ్డీ సబ్సిడీ, నెలకు గరిష్టంగా రూ. 4,800 వరకు ఇంధన వోచర్లు, జుఎ కొనుగోలుపై అదనపు ప్రయోజనాలు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు, మోటార్ వాహన పన్నులో 100శాతం వరకు రాయితీ, పాత వాహనాల బకాయిల మాఫీ వంటి సదుపాయాలు కల్పిస్తాయి" అని అశ్వినీ వైష్ణవ్? పేర్కొన్నారు. మరోవైపు, పశ్చిమాసియా సంక్షోభం, పాక్ గగనతల మూసివేత వంటి సవాళ్ల నేపథ్యంలో దేశీయ విమానయాన రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర కేబినెట్ సరికొత్త వ్యూహాత్మక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్-ూఖీ ధరల భారం నుంచి విమానయాన సంస్థలను కాపాడటానికి చమురు సంస్థలకు 10 వేల కోట్లను వడ్డీ లేని ఆర్థిక సాయంగా ప్రకటించింది.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్

కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా బుధవారం బాధ్యతలు తీసుకున్న వెంటనే డీకే శివకుమార్ తొలి కేబినెట్ సమావేశం నిర్వహించారు. డీకే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆయన శుభవార్త చెప్పారు. విద్యార్థులందరికీ ఫ్రీ బస్‌పాస్‌లు ఇస్తామని ప్రకటించారు. ఈ పాస్?లతో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగానే ప్రయాణించవచ్చని తెలిపారు. అలాగే రాష్ట్రంలో రైతుల వలసలు అరికట్టేందుకు తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వీటితోపాటు డీకే తొలి కేబినెట్ మీటింగ్?లో ఇతర సంక్షేమ కార్యక్రమాలపైనా నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాలను ముఖ్యమంత్రి శివకుమార్ వెల్లడించారు. మరి అవేంటంటే? ప్రస్తుతం కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో అమ్మాయిలకు, మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణం అమల్లో ఉంది. అయితే ఉచిత ప్రయాణం కోసం యువత నుంచి డిమాండ్ వస్తుందని అందుకే రాష్ట్రంలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్‌లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇక ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకాల కోసం, త్వరలోనే క్యాలెండర్‌ను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఇందులో ఎన్‌రోల్ చేసుకునేందుకు ప్రైవేట్ ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను నెల రోజుల్లోగా ఖరారు చేసి, ప్రభుత్వమే వీటిని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం ఇప్పటికే 56వేల ఉద్యోగాలను ప్రకటించిందని సీఎం అన్నారు. తదుపరి కేబినెట్ సమావేశం నాటికి, అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నోటిఫికేషన్‌లు ఎప్పుడు జారీ చేస్తారు? నియామక ప్రక్రియ ఎలా ఉంటుంది? అనే వివరాలతో ఒక క్యాలెండర్‌ను విడుదల చేస్తామని పేర్కొన్నారు. యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పన కోసమే కేబినెట్?లో గంటకుపైగా చర్చించామని డీకే అన్నారు.



**10వేల భారత్ జోడో యువ సంఘాల ఏర్పాటు!**

యవతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 10వేల భారత్ జోడో యువ సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఒక్కో యువ సంఘానికి రూ.10 లక్షలు అందజేస్తామని అన్నారు. ఒక్కో యువజన సంఘంలో రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డుల్లో 150 నుంచి 200 మంది సభ్యులు ఉంటారని సీఎం తెలిపారు. ఆ సంఘాల కార్యకలాపాలు క్రీడలు, సంస్కృతి, విద్య, నాయకత్వ అభివృద్ధిపై కేంద్రీకృతమ్మేలా ఉంటాయని అన్నారు.

**బెంగళూరుకు రూ.2వేల కోట్లు!**

ఇక అనధికార భవనాల యజమాన్యాలకు కూడా ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తుందని శివకుమార్ చెప్పారు. అందులో భాగంగానే బెంగళూరులో ప్రస్తుతం 1200 చదరపు అడుగుల స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ అవసరం లేదు. అందులోంచి వీటికి మినహాయింపు ఉంది. ఇకపై దీనిని 2500 చదరపు అడుగుల నిర్మాణాలకూ వర్తింపజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక గ్రేటర్ బెంగళూరు అథారిటీ, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని ప్రాంతాలతో సహా, బెంగళూరులో రహదారి మౌలిక సదుపాయాల పనుల కోసం రూ. 2,000 కోట్ల నిధుల కేటాయింపును మంత్రివర్గం ఆమోదించింది. చివరగా, ప్రజాస్వామ్య నాలుగు స్తంభాలు సమన్వయంతో పనిచేయాలని నొక్కి చెప్పారు. తాను ప్రభుత్వ విమర్శలకు వ్యతిరేకం కాదని, అయితే మీడియా 'కల్పిత కథనాలు' ప్రసారం చేయకూడదని అన్నారు. ప్రభుత్వానికి సహకరించాలని శివకుమార్ మీడియాకు విజ్ఞప్తి చేశారు.

# 'సెక్షన్ 301' విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగుమతులను నిషేధించడంలో విఫలమైన భారత్ సహా 60 దేశాలపై అదనపు సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అమెరికా ప్రభుత్వాన్ని ప్రతిపాదించడంపై ఇండియా స్పందించింది. వెట్టిచాకిరి చేసే కార్మికులు, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబంధించిన ఆందోళనలపై సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో భారత్ అమెరికాతో సంప్రదింపులు జరుపుతోందని పేర్కొంది. అదే సమయంలో వాషింగ్టన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా కృషి చేస్తోందని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. భారత్‌తో సహా 60 దేశాలపై తీసుకున్న చర్యలకు సంబంధించి యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ దర్యాప్తును పూర్తి చేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దర్యాప్తుల అనంతరం 1974 నాటి యూఎస్ వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 ప్రకారం ఈ 60 దేశాల దిగుమతులపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రభుత్వాన్ని ప్రతిపాదించిందని పేర్కొంది. అయితే ఇప్పటికే సెక్షన్ 232 సుంకాల పరిధిలోకి వచ్చే ఉత్పత్తులతో పాటు, మరికొన్ని ఇతర వర్గాలను ఈ ప్రతిపాదిత చర్యల నుంచి మినహాయించిందని స్పష్టం చేసింది. "సెక్షన్ 301 ప్రొసీడింగ్స్‌పై దర్యాప్తు విషయంలో అమెరికాతో భారత్ సంప్రదింపులు కొనసాగిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న ప్రకటించినట్లుగా, ఫిబ్రవరి 7 విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనకు అనుగుణంగా ఒక ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కూడా భారత్ సమాంతరంగా అమెరికాతో సంప్రదింపులు జరుపుతోంది. సెక్షన్ 301 కింద యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదిత టారిఫ్‌లు ఇంకా ఖరారు కాలేదు. ఆయా దేశాలు 2026 జూన్ 22 వరకు తమ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి అభ్యర్థనలను



యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు సమర్పించవచ్చు. లిఖితపూర్వక అభ్యర్థనలను 2026 జులై 6 వరకు సమర్పించవచ్చు. "

**మూడు నెలల క్రితమే దర్యాప్తు ప్రారంభం**

వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన వస్తువులను దిగుమతి చేయడం, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబంధించిన ఆందోళనలపై ఇండియా సహా 60 దేశాలపై 2026 మార్చి 11, 12 తేదీలలో రెండు వేర్వేరు సెక్షన్ 301 విచారణలను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రారంభించింది. ఈ క్రమంలో జూన్ 2న కీలక నిర్ణయం తీసుకుంది. వెట్టిచాకిరీ కార్మికులు విషయంలో తన దర్యాప్తు వివరాలను విడుదల చేసింది. 60 దేశాలపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ నిర్ణయం తీసుకొంది. 54 దేశాలపై 12.5శాతం, ఆరు దేశాలపై 10 శాతం సుంకాలను విధించాలని ట్రంప్ సర్కార్‌ను కోరింది.

ఈ మేరకు యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జెమీసన్ గ్రీర్ ఓ ప్రకటన చేశారు.

ఈ ప్రతిపాదనలో కెనడా, ఈక్వెడార్, యూరోపియన్ యూనియన్ (ఈయూ), ఇండోనేసియా, మెక్సికో, పాకిస్థాన్‌ల దిగుమతులపై 10 శాతం అదనపు సుంకం, అలాగే భారత్, చైనాలతో సహా మరో 54 దేశాల దిగుమతులపై 12.5 శాతం సుంకం విధించడం ఉంది. కాగా, వాణిజ్య రంగంలో పాక్, ఇండోనేసియాలు భారత్‌కు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. కాగా, 60 దేశాలపై అదనపు సుంకాల చర్య ఇంకా ప్రతిపాదన దశలోనే ఉంది. ఇంకా అమలవ్వలేదు.

**'వెట్టిచాకిరి కారణంగా అమెరికా కార్మికులకు ఇబ్బందులు'**

కాగా, వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగుమతుల నిషేధంపై యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జెమీసన్ గ్రీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ వాణిజ్య భాగస్వామ్య దేశాలు కూడా వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగుమతుల నిషేధంలో అరికట్టలేకపోయా యని అన్నారు. ఈ విషయం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వెట్టిచాకిరీ కారణంగా అంతర్జాతీయ లేబర్ మార్కెట్లో అమెరికా కార్మికులకు తీవ్ర పోటీ ఎదురవుతోందని చెప్పారు. అసమానతలను తాము ఇక సహించలేమని అసహనం వ్యక్తం చేశారు.

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు గిరిజనుల పట్ల వ్యతిరేక మనస్తత్వాన్ని కలిగి ఉన్నాయని కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. గిరిజనుల ప్రాణాధారమైన జల్, జంగల్, జమీన్ (నీరు, అడవులు, భూమి) హక్కులను హరిచేందుకు ఆ రెండు సంస్థలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గిరిజనుల పురోగతిని అడ్డుకుంటూ, వారి ప్రాథమిక హక్కులను హరించడమే బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ల ముఖ్య ఉద్దేశమని రాహుల్ పేర్కొన్నారు. 'ఆదివాసీ కాంగ్రెస్' ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాహుల్ పాల్గొన్నారు. అనంతరం, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఈ వ్యాఖ్యలు చేశారు.

"ఆదివాసీలే భారతదేశానికి అసలైన సంరక్షకులు. భారత చారిత్రక స్పృహ, విజ్ఞత ఎవరిలో అయితే మూర్తీభవించి ఉన్నాయో, ఆ వ్యక్తులే వీరు. ఇదే సత్యం. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం. మిమ్మల్ని వనవాసులుగా ముద్రవేసి, మీకు ఉన్న జల్, జంగల్, జమీన్ హక్కులను దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి." ఆదివాసీల హక్కులు, రక్షణ కోసం పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీ రాహుల్ స్పష్టం చేశారు. ఆదివాసీల అస్తిత్వాన్ని, వారి జల్, జంగిల్, జమీన్ హక్కులను కాపాడే వరకు తమ పోరాటం ఆగదని ఆయన పేర్కొన్నారు.

**ఎం. కరుణానిధి సేవలను గుర్తుచేసుకున్న రాహుల్**

మరోవైపు, బుధవారం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి జయంతి సందర్భంగా రాహుల్‌గాంధీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరుణానిధిని ఒక రచయిత, కవి, మేధావిగా రాహుల్ అభివర్ణించారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పట్ల ఆయన జీవితకాల నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. "ఎం.కరుణానిధి కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదు. ఒక రచయిత, కవి, మేధావి. ప్రతి భారతీయుడిని సమానంగా చూసే రాజ్యాంగాన్ని ఆయన విశ్వసించారు. కళైజ్ఞర్ జయంతి సందర్భంగా ఆయనకు నా వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. తమిళనాడు ప్రజల ఆరాధ్య నాయకుడైన ఆయన సామాజిక న్యాయం, సమానత్వం, హేతుబద్ధమైన ఆలోచన, ప్రజాస్వామ్య విలువల పట్ల జీవితాంతం నిబద్ధతతో లెక్కలేనన్ని జీవితాలను మార్చారు. కరుణానిధి కళ, సాహిత్యం సహా ప్రజా జీవితానికి చేసిన అపారమైన సేవను ప్రగాఢమైన గౌరవంతో ఎప్పటికీ గుర్తుంచుకుంటాం" " అని రాహుల్? గాంధీ ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**'కరుణానిధి జీవితాలను మార్చారు'**

అలాగే, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కూడా కరుణానిధికి నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆయన చేసిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**తండ్రి సేవలను స్మరించుకున్న స్టాలిన్?**

తన తండ్రి జయంతి సందర్భంగా డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ బుధవారం చెన్నైలోని ఓమందరార్ ప్రభుత్వ ఎస్టేట్‌లో ఉన్న కళైజ్ఞర్ కరుణానిధి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. పార్టీ నాయకులతో కలిసి వచ్చిన స్టాలిన్, పుష్పాలు సమర్పించి, తమిళనాడు రాజకీయ, సామాజిక అభివృద్ధికి కరుణానిధి చేసిన సేవలను స్మరించుకున్నారు. స్మారక కార్యక్రమాల్లో భాగంగా ఆయన చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి, అనంతరం పార్టీ యువజన విభాగం కార్యాలయాన్ని సందర్శించారు. ముత్తువేల్ కరుణానిధి (1924 జూన్ 3- 2018 ఆగష్టు 7) తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) పార్టీకి అధ్యక్షుడిగా దశాబ్దాల పాటు పనిచేశారు. ఆయనను ప్రజలు, అభిమానులు ఆప్యాయంగా "కళైజ్ఞర్" (అంటే కళాకారుడు) అని పిలుచుకుంటారు. అంతేకాదు, తన సుదీర్ఘమైన 60 ఏళ్ల రాజకీయ జీవితంలో, తాను పోటీ చేసిన ఏ ఒక్క ఎన్నికలోనూ ఓడిపోలేదు.

## సీబీఎస్ఈ వివాదం.. రంగంలోకి కేంద్రం

**న్యూఢల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ రీవేల్యూషన్ ప్రక్రియలో లోపాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. బోర్డు ఛైర్మన్ రాహుల్ సింగ్, కార్యదర్శి హిమాంశు గుప్తాలనుబదిలీ చేసింది. వారి స్థానంలో కొత్త ఛైర్మన్‌గా లోఖండే ప్రశాంత్ సీతారామ్, కార్యదర్శిగా వరుణ్ భరద్వాజ్‌ను నియమించింది. అంతేకాదు,ఈ వివాదంపై విచారణకు కమిటీని నియమించింది. ఛైర్మన్ హోదాలో సీబీఎస్ఈ బోర్డు మొత్తం పనితీరు, పరిపాలన బాధ్యతలను రాహుల్ సింగ్ నిర్వర్తిస్తుండగా.. బోర్డుకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, ఆడిట్, ప్రజా సంబంధాలు వంటి విభాగాలను హిమాంశు చూసుకుంటున్నారు.ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానం అమలు, విద్యార్థులు నుంచి వచ్చిన సమస్యలపై విచారణ జరిపేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సామర్థ్య నిర్మాణ కమిషన్ ఛైర్‌పర్సన్ ఎస్. రాధా చౌహాన్ ఈ ఏకసభ్య కమిటీకి అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీ తన నివేదికను నెలలోగా సిబ్బంది వ్యవహారాలు- శిక్షణ విభాగానికి సమర్పిస్తుంది. మరోవైపు, ఓఎస్ఎం అమలు, విద్యార్థులు నివేదించిన సమస్యలపై కమిటీ సభ్యులకు వివరించడానికి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ సంజయ్ కుమార్‌తో పాటు రాహుల్ సింగ్‌కు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు జారీ చేసింది.జవాబు పత్రాలు తారుమారు కావడం, మూల్యాంకనంలో తప్పులు, తప్పుడు దిశానిర్దేశం, తప్పుడు గ్రేడ్‌ల కేటాయింపు వంటి అనేక సమస్యలు ఉన్నాయి. స్కాన్ చేసిన కాపీల తమవి కావని కనుగొన్నారు. మూల్యాంకన ప్రక్రియలో సుమారు 20 జవాబు పత్రాల పొంతన లేనివిగా గుర్తించినట్లు సీబీఎస్ఈ అధికారులు అంగీకరించారు. వేదాంత్ అనే విద్యార్థి తన సమాధాన పత్రం కాదని, వేరే ఎవరో రాసిన పేపర్లు తనదాంటో కలిపేశారని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అయ్యింది. దీంతో దేశవ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు తమకూ ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయని వాపోయారు. ఈ వివాదంపై ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా స్పందిస్తూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## పెట్రోల్, గ్యాస్ కష్టాలు తీరినట్టే... అమల్లోకి వచ్చిన సీఈపీఏ



**న్యూఢిల్లీ :** అమెరికా?ఇరాన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా భారత్ ఇంధన రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు భారీగా పెరిగి, సరఫరా కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి ఊరట లభించింది.హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచంలోని అత్యధిక చమురు, గ్యాస్ రవాణా జరుగుతుంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల వల్ల నౌకల రవాణాలో అంతరాయం ఏర్పడటంతో భారత్‌కు ఇంధన సరఫరా దెబ్బతిన్నది. దీని ప్రభావంతో పెట్రోల్, ఎల్‌పీజీ ధరలు పెరిగాయి. సరఫరా కొరత ఏర్పడింది. పానిక్ బయింగ్ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో భారత్‌కు ప్రత్యామ్నాయ మార్గం అవసరమైంది.భారత్?ఒమన్ మధ్య కుదిరిన కాంప్రెహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్ (సీఈపీఏ) 2025, జూన్ నుంచి అమలులోకి వచ్చింది. ఈ ఒప్పందం ద్వారా ఒమన్‌లోని ప్రధాన పోర్టులు (సలాలా, దుక్మ్ వంటివి) ద్వారా భారత్‌కు చమురు, ఎల్ఎన్జీ, ఇతర ఇంధన ఉత్పత్తులు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా అవుతాయి. ఒమన్ తీర ప్రాంతం హోర్ముజ్ జలసంధికి వెలుపల ఉండటం ఈ ఒప్పందాన్ని వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనదిగా మార్చింది. ఇది భారత్‌కు సురక్షితమైన, నమ్మదగిన ఇంధన సరఫరా మార్గాన్ని అందిస్తోందిఒమన్‌తో ఒప్పందం కారణంగా హోర్ముజ్‌పై అత్యధిక ఆధారపడటం తగ్గుతుంది. పెట్రోల్, ఎల్‌పీజీ, డీజిల్ సరఫరా స్థిరంగా ఉంటుంది. ధరల పెరుగుదల నియంత్రణలో ఉంటుంది. ప్రజల ఆందోళన తగ్గి, సాధారణ సరఫరా పరిస్థితి ఏర్పడుతుంది.ఈ ఒప్పందం కేవలం తాత్కాలిక పరిష్కారం కాదు. దీర్ఘకాలికంగా భారత్ ఇంధన దిగుమతులను వైవిధ్యపరచడంలో, సప్లై చైన్‌ను బలోపేతం చేయడంలో మైలురాయిగా నిలుస్తుంది.ప్రస్తుత భూరాజకీయ పరిస్థితులు ఏ సమయంలోనైనా హోర్ముజ్ జలసంధిని ప్రభావితం చేసే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఒమన్ లాంటి స్నేహపూర్వక దేశంతో బలమైన వాణిజ్య ? ఇంధన భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవడం భారత్ దూరదృష్టి, వ్యూహాత్మక విజ్ఞతను చూపిస్తోంది. ఇది భారత్ ఇంధన భద్రతలో కొత్త అధ్యాయం.

# హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో స్వచ్ఛ పదం మరియు క్లీన్ స్వీప్ కార్యక్రమం

-మన గ్రామంమే మన ఇల్లు తెదేపా నాయకులు హెచ్ ఎన్ రాము
-పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం ప్రతి పౌరుడు బాధ్యత తేదేపా నాయకులు హెచ్ ఎన్ రాము
-పరిశుభ్రమైన గ్రామం అంటే కేవలం రోడ్లు మాత్రమే కాదు ఆరోగ్యవంతమైనది జీవితం
-పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాలకు బలమైన పునాది తేదేపా నాయకులు హెచ్ ఎన్ రాము





**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:జూన్03:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో గ్రామపంచాయతీ అప్పలకుంట గ్రామంలో అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో స్వచ్ఛ పతం మరియు క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అయిన కిరికెర మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ హెచ్ ఎన్ రాము మీడియా తో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రజారోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గ్రామం పరిశుభ్రంగా ఉండటం కేవలం అందం కోసం మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం ఆర్థికాభివృద్ధి మరియు భవిష్యత్తు తరాల సంక్షేమానికి అత్యంత అవసరమని మన గ్రామం మన ఇల్లు లాంటిది మనం ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా గ్రామాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యవంతమైన సమాజానికి ప్రతీక గ్రామంలో చెత్త లేకుండా కాలువలు శుభ్రంగా ఉండి తాగునీరు కలుషితం కాకుండా ఉంటే ప్రజలు అనేక వ్యాధుల నుండి రక్షించబడతారు. అలాగే గ్రామంలో పరిశుభ్రత పాటించడం వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కలరా వంటి వ్యాధులు తగ్గుతాయని చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు ఈగలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని అందువల్ల ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ పరిశుభ్రత వల్ల కలిగే లాభాలు పరిశుభ్రమైన గ్రామానికి ప్రభుత్వం నుండి ప్రత్యేక గుర్తింపు లభించే అవకాశం ఉంటుంది అభివృద్ధి పనులకు అధిక నిధులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి గ్రామానికి వచ్చే అధికారులు అతిథులు మంచి అభిప్రాయం కలిగి ఉంటారు పరిశుభ్రత ఉన్న చోట పెట్టుబడులు అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా జరుగుతాయి గ్రామంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా సేకరించాలని తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు మొక్కలు నాటడం చెత్తను సక్రమంగా పారవేయడం కాలువలను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పరిశుభ్రమైన గ్రామం అంటే కేవలం శుభ్రమైన రోడ్లు మాత్రమే కాదు ఆరోగ్యవంతమైన ప్రజలు సురక్షితమైన వాతావరణం స్వచ్ఛమైన నీరు పచ్చదనం మరియు అభివృద్ధి చెందిన జీవన విధానం కూడా అందులో భాగమే మన గ్రామం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా నిలవాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువత మరియు విద్యార్థులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని గ్రామ శుభ్రత కోసం గ్రామ ప్రజలకు కొంత సమయం కేటాయిస్తే గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని తెలిపారు. చివరగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం లేకుండా విజయవంతం కావు పరిశుభ్రమైన గ్రామం నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత మన గ్రామాన్ని శుభ్రంగా ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందిన గ్రామంగా మార్చేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. ఇలా గ్రామ పరిశుభ్రతను కాపాడటం ద్వారా ప్రజారోగ్యం మెరుగుపడటమే కాకుండా గ్రామ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మరియు భవిష్యత్తు తరాల సంక్షేమానికి బలమైన పునాది ఏర్పడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్ ఎన్ రాము తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిపి రామంజి మరియు ఇతర సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది

# పంజాబ్ తరహాలో కాంట్రాక్టు,అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలి

ఆర్టీసి ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి
జిఓ నెం 975 ని రద్దు చేసి మున్సిపల్ సేవలు యధావిధిగా కొనసాగించాలి: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్




**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** పంజాబ్ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు,అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగ, కార్మికులను క్రమబద్ధీకరించా లని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుంతకల్లు బిటీ పక్కీరప్ప భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తూ 65,048 మంది కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను క్రమబద్ధీకరిం చేందుకు ఆమోదం తెలిపిం దన్నారు. మన రాష్ట్రంలో కనీస వేతనాలు లేక మూడు లక్షల మంది పైన ఉద్యోగ, కార్మికులు క్రమబద్ధీకరణకు నోచుకోక ఆందోళన చెందు తుంటే ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదన్నారు,మన రాష్ట్రంలో ఉన్నటు వంటి కాంట్రాక్ట్ వ్యవస్థని రద్దు చేయాలని ఆ దిశగా కాలయా పన చేయకుండా నిర్ణయం తీసుకోవాలన్నారు. విద్యుత్ బస్సుల వినియోగాన్ని స్వాగ తిస్తున్నామని కానీ బస్సుల నిర్వహణ పూర్తిగా ఆర్టీసీ నే చూడాలన్నారు. ఇప్పటికే విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2 డిపోలను పూర్తిగా ఖాళీ చేయించి ప్రైవేట్ కంపెనీ ల వారికి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు, ఆర్టీసీలో ఉద్యోగుల రిక్రూట్మెం ట్ దాదాపుగా 14 సంవత్సరా ల నుండి ఆగిపోయిందని, వెంటనే నూతన రిక్రూట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత విజయ వాడలోని 400 కోట్ల రూపా యలు విలువ చేసే ఆర్టీసీ స్థలాన్ని లులు కంపెనీ వారికి 99 సంవత్సరాల లీజుతో ఇప్పటికే అప్పచెప్పారన్నారు, ఇప్పటికైనా ఆర్టీసీ ప్రైవేటీ కరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకొని ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి, ఉద్యోగుల రిక్రూట్మెంట్ చేపట్టాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు,మున్సిపాలిటీల పరిధిలో ఉన్న సేవలను ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం 975 విడుదల చేయడం అన్యాయ మన్నారు,వాహనాల నిర్వహ ణ, వాటర్ వర్క్స్,లైటింగ్ వంటి కార్మికులు నిర్వహిస్తు న్న పనులు ప్రైవేటు వారికి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తు న్నామన్నారు,పిపిపి విధానం లో భాగంగా ప్రైవేటు పరం చేయాలని చూస్తే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చిరంజీవి, గుంతకల్లు మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, సహాయ కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా సిఎం. ఏర్పాటు చేసిన రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న.

**సిసీటివి 360 అనే అధునాతన నిఘా వ్యవస్థ సహాయంతో అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ చేసిన నంద్యాల పోలీసులు**

**నంద్యాల జిల్లాలో నిందితుల వద్ద నుండి రూ. 14,01,500/- నగదు, కారు మరియు 45 లీటర్ల నాటు సారాయి స్వాధీనం.**

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఐపియస్‌లి**




**నంద్యాల:జూన్=03 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 20.04.2026 తేదిన వేకువ జామున సుమారు 03.30 గంటలకు జరిగిన ఐటీసీ సిగరెట్ గోడౌన్ లో చోరీ చేసిన సిగరెట్ ల కేసును రాష్ట్రవ్యాప్తంగా సిఎం ఏర్పాటు చేసిన రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సిసీటివి360 అనే అధునాతన నిఘా వ్యవస్థ సహాయంతో నంద్యాల జిల్లా పోలీసులు కేసును చేదించడం జరిగింది. డోన్ టౌన్ పోలీసులు మరియు సిసీఎస్ నంద్యాల పోలీసులు, అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను 03.06.2026 తేదీన డోన్ పట్టణం వెలుపల గుత్తి రోడ్ కు పోవుదారిలో ఉన్న రుద్రాక్ష గుట్ట ప్రక్కన నేటి ఉదయం అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ చేసిన ప్రదేశం :- డోన్ పట్టణం వెలుపల గుత్తి రోడ్డులోని రుద్రాక్ష గుట్ట సమీపంలో నంద్యాల జిల్లా యస్ పి గారి ప్రత్యేక ఆదేశాల మేరకు మరియు డోన్ డిఎస్ పి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు మరియు డోన్ పి.శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డోన్ టౌన్ యూపీఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. ఇంతియాజ్ బాష గారికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, సీసీఎస్ నంద్యాల ఇన్స్పెక్టర్ శ్రీ పి. సురేష్ కుమార్ గారి సహకారంతో ప్రత్యేక పోలీసు బృందంగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు డోన్ పట్టణం వెలుపల గుత్తి రోడ్డులోని రుద్రాక్ష గుట్ట సమీపంలో డిఎల్ 1సిక్యు9769 నంబరు గల మారుతి సుజుకి స్విఫ్ట్ కారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎఐ 360 కెమెరాల ద్వారా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులని వెల్లడైంది.నేడు వారిని అరెస్ట్ చెయ్యడం జరిగింది. విచారణలో నిందితులు తమ మరో సహచరుడుతో కలిసి 20.04.2026 తేదీన డోన్ టౌన్‌లోని ఐటీసీ సిగరెట్ గోడౌన్‌లో చోరీ చేసి భారీ మొత్తంలో సిగరెట్ కార్టన్లను అపహరించినట్లు అంగీకరించారు. అనంతరం ఆ సొత్తును హైదరాబాద్‌లో విక్రయించి పొందిన నగదును తమ వద్దే ఉంచుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కడప పట్టణంలో కూడా ఇదే తరహా నలుగురు చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. సదరు పరారిలో ఉన్నారు

## అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి




**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు అల్పాహారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, అందిస్తున్న ఆహార నాణ్యత, రుచి, శుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ సిబ్బంది భోజనం కోసం వచ్చిన వారితో దురుసుగా వ్యవహరించా రాదని సిబ్బందికి కమిషనర్ తెలిపారు. క్యాంటీన్‌లో ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించిన కమిషనర్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికీ సమయానికి ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు శుభ్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను విడుదల చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :జూన్=03 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను విడుదల చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి జూన్ 4 వ తేదీ నుంచి 12 వ తేదీ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు కు రెండేళ్ల కార్యక్రమాలు మామకు వెన్నుపోటు పొడిచి పార్టీ ని,పార్టీ గుర్తును లాక్కొన్న నాటి చంద్ర బాబు. అబద్ధపు హామీలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిన నేటి చంద్రబాబు. మహానాడు కార్యక్రమంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి మీద విమర్శలు తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి ఊసే లేదు..... నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానన్న హామీ ఏమైంది బాబు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కొత్తపించన్ల కోసం పడిగాపులు కాస్తున్న ప్రజలు నీకు కనపడడం లేదా బాబు. ఏడాదికి మూడు సిలిండర్లు హామీ దేవుడికి ఎరుక..... బుక్ చేసిన సిలిండర్లు నెలకు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి చంద్ర బాబుగారిదే పాల్గొన్న సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవిరెడ్డి ,నీలి శ్రీనివాసులు, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,తోట బుచ్చిరెడ్డి,ఉప్పరి సుబ్బరాయుడు, తెలుగు జెంజన్న,వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె (అవుకు) ప్రజాజ్యోతి:జూన్=03** అవుకు పట్టణంలోని మస్జిద్ ప్రాంతానికి చెందిన షేక్ యాసీన్ అనే పాలిష్ కటింగ్ కార్మికుడు తన విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ తరపున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి



**బనగానపల్లె:జూన్=03 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గ గ్రామీణ ప్రాంత యువత వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే సమున్నత లక్ష్యంతో శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో గ్రామ యువకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో బనగానపల్లె నియోజకవర్గ యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 8 క్రికెట్ జట్లకు ఉచితంగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.

# ఫారెస్ట్ చెక్ పోస్ట్ ను తక్షణమే ఎత్తేయాలి: సిపిఐ లిబరేషన్

**గోపవరం జూన్ 3 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజల ప్రాణాలను హరిస్తున్న సిద్దవటం, అట్లూరు ఫారెస్ట్ చెక్ పోస్ట్ ను తక్షణమే ఎత్తివేయాలి – సిపిఐ (ఎంల్ ) లిబరేషన్ పార్టీ డిమాండ్ శ్రీశైలం, మాలకొండలోలాగ రోడ్డుకు ఇరువైపులా కంచె నిర్మించాలి. ప్రజాప్రతినిధులు తమ స్వార్ధ ప్రయోజనాలను పక్కనపెట్టి చెక్ పోస్టులను ఎత్తివేసేందుకు కృషిచేయాలి. కలివికోడి ముసుగులో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. బద్వేల్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలను హరిస్తున్న అట్లూరు సిద్ధవటం ఫారెస్ట్ చెక్ పోస్ట్ ను తక్షణమే ఎత్తివేసి, మాలకొండ, శ్రీశైలం అడవులలోలాగా ఎత్తయిన కంచెను నిర్మించి, కలివికోడి ముసుగులో జరిగిన అక్రమాలపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 11. గంటలకు స్థానిక బద్వేలు పట్టణం భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, కలివికోడి పేరుతో అట్లూరు సిద్దవటం ఫారెస్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రాత్రి 9 నుండి ఉదయం 5:00 వరకు రాకపోకలు ఆపివేయడంతో బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు నుండి అట్లూరు వరకు ఉన్న ప్రజానీకం అత్యవసర వైద్య అవసరాల కోసం కడప తిరుపతి చెన్నై లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే సుమారు వంద కిలోమీటర్ల పైబడి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఉన్నదని, వెళ్లేలోపే కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గానికి మూడు రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏ ఒక్క రాజకీయ పార్టీ ప్రతినిధి ఫారెస్టు చెక్పోస్ట్ సమస్యను




పరిష్కరించలేకపోవడం ఈ నియోజకవర్గ ప్రజల దురదృష్టమని విమర్శించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం పనిచేశారు తప్ప చెక్పోస్ట్ తొలగించే దిశగా కృషి చేయలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. అటు మాలకొండ ఇటు శ్రీశైలం అటవీ ప్రాంతాలలో అక్కడి ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రోడ్డుకు ఇరువైపులా 15 అడుగుల ఎత్తు కంచెను నిర్మింప చేశారని, వారిలాగా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు ఆ దిశగా కృషి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కలివికోడి ముసుగులో కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగంతో . దారి మళ్ళాయని దానిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని వారి మీద చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఈ చెక్ పోస్ట్ ఎత్తివేత సమస్యపై దృష్టి సారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు విజయరావు, నారాయణ బి కోడూరు మండల కార్యదర్శి మార్క్ మరియు పట్టణ కమిటీ సభ్యులు మూర ఈశ్వర్, రమణ, నరసింహ టిడిపి నాయకులు జెటి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎంహెచ్ఓ ల పై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం. చిన్ని డిమాండ్.**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (ప్రజా జ్యోతి)**ఐబద్వేలు,పోరుమామిళ్ళ,మైదుకూరు సంభందించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం. చిన్ని డిమాండ్ చేసారు. బుధవారం నాడు బద్వేలు పట్టణంలో ఉన్న డివైఎఫ్ఐ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు, పోరుమామిళ్ళ, మైదుకూరు ప్రాంతాలలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా ఆర్ఎంపీ వైద్యులు వెలుస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ఎంపీ లు ఇంజెక్షన్లు వేయడం కానీ,మందుల చీటి రాయడం కానీ, సెలైన్ బాటిళ్లు,ఆక్సిజన్ వంటివి ఏవీ పెట్టకూడదు కానీ దర్జాగా ఎంబీబీఎస్ డాక్టర్ల లాగా స్టేటస్కోప్ మెడలో వేసుకుని ప్రజలకు వైద్యం చేస్తున్నారు అన్నారు.వీరి వైద్యం వికటించి బద్వేలు,మైదుకూరు, పోరుమామిళ్ళ ప్రాంతాలలో చాలా మంది చనిపోవడం లేదా తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్ళిన సంఘటనలు చాలా వరకు ఉన్నాయని అన్నారు.కేవలం డిప్యూటీ డీఎంహెచ్ఓ ల తనిఖీలు నిర్లక్ష్యం కారణంగానే ఇవ్వన్ని జరుగుతున్నాయని.ఒకవేళ ప్రజా సంఘాలుగా ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి వాళ్ళు ఇచ్చే ముడుపులు తీసుకుని చూసి చూడనట్టు వెళ్ళిపో తున్నారు అన్నారు.సీజ్ చేసిన మరు సటి రోజు మళ్ళీ ఆర్ఎంపీ క్లినిక్ లు తెరుసు _న్నారు అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు డిప్యూటీ డీఎం హెచ్ ఓ పై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఔఖీ× గా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమా వేశంలో



పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ యువరాజ్ సహాయ కార్యదర్శి నరసింహా తదితరులు మహిళా కో కన్వీనర్ నాగేశ్వరి పట్టణ ఉపాధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ పై విమర్శలు రాజకీయ దివాళా కోరుతనమే

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ !!**

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)**ఐఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ ఘాటుగా విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, మందుల శామ్యూల్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పవన్ కల్యాణ్ లక్ష్యంగా చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెంకే జగదీష్ మాట్లాడుతూ, రాష్ట్రాల అభివృద్ధి, పరిపాలన, ప్రజా సంక్షేమ అంశాలపై చర్చ జరగాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దూషణలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిపై ఆధారరహిత ఆరోపణలు చేయడం ద్వారా కొందరు రాజకీయ నాయకులు తాత్కాలిక ప్రచారం పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుంచి సామాజిక బాధ్యత, పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారని, అలాంటి మా నాయకుడిపై అసత్య ప్రచారం చేయడం వెనుక రాజకీయ స్వార్థం తప్ప మరే ఉద్దేశ్యం కనిపించడం లేదని పేర్కొన్నారు. తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నాయకులు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై అనవసరంగా స్పందించడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్ర ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడిపై మరో రాష్ట్రానికి చెందిన నేతలు అవాకులు, చవాకులు పేలడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతుందని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన శాఖల ద్వారా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరువవుతున్నాయని జగదీష్ పేర్కొన్నారు. అలాంటి సమయంలో రాజకీయంగా ఎదుర్కోలేని నాయకులు వ్యక్తిగత విమర్శల ద్వారా వార్తల్లో నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు రాజకీయ ఆరోపణలను కాకుండా నాయకుల పనితీరును గమనిస్తున్నారని, అందువల్ల అసత్య ప్రచారాలకు ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. పవన్ కల్యాణ్ పై విమర్శలు చేసే ముందు ఆయన ప్రజా జీవితంలో చేసిన సేవలు, విపత్తుల సమయంలో అందించిన సహాయం, యువతలో కలిగించిన చైతన్యం, రాజకీయాల్లో తీసుకొచ్చిన మార్పులను గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడిని విమర్శల ద్వారా బలహీనపరచాలని చేసే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని, అలాంటి రాజకీయ ధోరణిని ప్రజలే తిప్పికొడతారని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ అవి అంశాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారడం సమాజానికి మంచిది కాదని పెంకే జగదీష్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సంబంధిత నాయకులకు సూచించారు. ప్రజాస్వామ్యంలో హుందాతనం, పరస్పర గౌరవం అత్యంత ముఖ్యమని, వాటిని విస్మరించి చేసే రాజకీయ వ్యాఖ్యలు చివరకు ప్రజల చీత్కారానికి గురవుతాయని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారంలో సాచివేత ధోరణి తగదు

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (ప్రజా జ్యోతి)** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంబించడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు విమర్శించారు. బుధవారం ఉదయం ప్రొద్దుటూరులోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లయినా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లయిందని, అయినప్పటికీ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 30 వేల కోట్ల పైబడిన బకాయిలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. సమస్యల పరిష్కారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే పోరాటమే శరణ్యమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న ప్రభుత్వం సాచివేత ధోరణిలో ముందుకు వెళ్తున్నదన్నారు.కరోనా మహమ్మరితో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య




నియామకాలు ఆలస్యం చేయడం తగదు అన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులు లేవన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీంకోర్టు ఆదేశాలపై పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, గోపీనాథ్,సుబ్బారావు, కంబగిరి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు

**ప్రజా జ్యోతి చెన్నూరు జూన్3** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు సందర్భంగా వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు అనేక నిరసన కార్యక్రమా నాలుగో తేదీ ఉదయం 9:30 నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్ విగ్రహం నుండి ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కమలాపురం మాజీ శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు సూపర్ సిక్స్, ఆమె పత్రాలను దగ్ధం చేసే కార్యక్రమం భద్రం చేసే కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొంటారని ఈ కార్యక్రమంలోని ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం వైయస్సార్ పార్టీ మండల కన్వీన జిఎం భాస్కర్ రెడ్డి చేయాలని కోరారు.

## వైభవ్ సూర్యవంశీపై ఐఐఎమ్ అధ్యయనం

**నంద్యాల:జూన్=03 ప్రజాజ్యోతి**

ఇండోర్: ఐపీఎల్లో అద్భుత బ్యాటింగ్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్న 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అధ్యయనం మేనేజ్మెంట్ (ఇండోర్) ప్రత్యేక నిర్వహించనుంది. చిన్న వయసులోనే అసాధా రణ విజయాలు సాధించే ప్రతిభావం తులపై ఖ్యాతి, అంచనాల ఒత్తిళ్లు ఎలాంటి ప్రభావం చూపుతాయన్న అంశంపై ఐఐఎమ్ పరిశోధన చేయనుంది. అందుకు వైభవ్ సూర్యవంశీని ఉదాహరణగా తీసుకోబోతోంది. "వైభవ్ లాంటి బాల మేధావులు అద్భుత ప్రదర్శనలు చేసేందుకు ప్రేరేపించే కారకాలు ఏంటి? వాళ్ల ప్రాక్టీస్ ఎలా ఉంటుంది. బి మనస్తత్వం ఏంటి. వాళ్లు గొప్పగా రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కోచ్లు, సీనియర్లు ఎలాంటి సహకారం ఇస్తున్నారు. ఒక దశకు వచ్చిన తర్వాత ఎదురయ్యే అడ్డంకులను ఎలా ఎదుర్కొంటున్నారు. తదితర అంశాలను పరిశోధించబోతున్నాం" అని ఐఐఎం డైరెక్టర్ హిమాంశు రాయ్ చెప్పారు.





వైభవ్ సూర్యవంశీపై ఐఐఎమ్ అధ్యయనం

## కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల వెన్నుపోటు పోస్టర్ఆవిష్కరించిన అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ నాయకులు.



**అనంతగిరి మండలం. జూన్ 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. మండల కేంద్రమైన అనంతగిరిలో బుధవారం నాడు అనంతగిరి మండల వైయస్ఆర్ పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కూటమి ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్లు అనే నినాదంతో పార్టీ నాయకుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురై పాలనపై విసుకు చెందారని అందుకు నిరసనగా రాష్ట్ర వై.ఎస్.ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు. అరకు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే రేగ మత్స్యలింగంసూచనల మేరకు మండల నాయకులసమక్షంలో వెన్నుపోటు పోస్టర్ ఆవిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ. వైయస్సార్ పార్టీ అనంతగిరి మండలం మాజీ ఎం.పీ.పీ శెట్టి నిలవేణి. అరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి. మండల ప్రధాన కార్యదర్శి గుజ్జల మధుసూదన్. పార్టీ సీనియర్ నాయకుడు దురియా సుబ్బారావు. బీసీ సెల్ అధ్యక్షుడు చందు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పాలనకునిరసనగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ.




వైయస్సార్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సూర్యనారాయణ వెల్లడి. పార్టీ నాయకులు. కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపు. అనంతగిరి మండలం. జూన్ 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వ పాలనకు నిరసనగా వైయస్సార్ పార్టీ భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పార్టీ అధ్యక్షుడు సూర్య నారాయణ ఒక ప్రకటనలో వెల్లడిం చారు. ర్యాలీ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం మొదటగా అనంతగిరి జూనియర్ కళాశాల నుండి ప్రారంభమై అనంతగిరి ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగుతుంది స్పష్టం చేశారు.

## వసతి గృహంలో మలేరియాను నివారిద్దాం.

**డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ప్రజా జ్యోతి చెన్నూరు జూన్3** రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వసతి గృహాల్లో మలేరియా నిర్వహిస్తామని జిల్లా మలేరియా అధికారి హరిపు, పీహెచ్ వైద్యాధికారి వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చెన్నూర్ లోని కే ఓ ఆర్ కాలనీలోని వసతి గృహంలో డివిజనల్ అధికారి మురళీధర్ ఆధ్వర్యంలో వసతి గృహం లో స్ప్రే చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల్లో వర్షాకాలంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని రాత్రులు దోమతెరలు వాడాలని వారి విద్యార్థులకు సూచించారు పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. విద్యార్థులకు ఏదైనా అనారోగ్య సమస్యలు కలిసినప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి పై చూపించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బాల పుల్లయ్య., సుబ్బరామయ్య, శాంతి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పంచాయతీ ప్రత్యేక అధికారి చక్రవర్తి,పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్

హోళగుంద గ్రామంలో ముమ్మరంగా 'స్వచ్ఛ పథం' కార్యక్రమంలి



**హోళగుంద,జూన్ 03, ప్రజా జ్యోతి న్యూస్:-** పది సరళ పరిశుభ్రత తోనే ఆరోగ్యమని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటుతూ, హోళగుంద గ్రామంలో బుధవారం పంచాయతీ ప్రత్యేక అధికారి చక్రవర్తి, పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మి కులు గ్రామంలోని పలు ప్రధాన రహదా రులు, వీధుల్లో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగించి . ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్ ట్రాక్టర్ల ద్వారా చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించారు. చెత్తను పూర్తిగా తొలగించిన అనంతరం, దోమలు, ఈగలు వ్యాపించకుండా మరియు అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమానికి ముందు వీధులు చెత్తతో నిండి అసహ్యంగా కనిపించగా, ఈ స్వచ్ఛత డ్రైవ్ ముగిసిన తర్వాత ఎంతో శుభ్రంగా, ఆహ్లాదకరంగా మారాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలంతా సహకరించాలని, ఎక్కడికక్కడ చెత్త వేయకుండా డస్ట్‌బిన్‌లను ఉపయోగించాలని కోరారు. అదేవిధంగా చెత్తను పంచాయతీ చెత్త బండి లోనే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను విడుదల చేసిన వై. సీతారాం రెడ్డి



**కౌతాళం,జూన్03 ప్రజాజ్యోతి** రాంపురం గ్రామం నందు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి పిలుపుమేరకు వై సీతారామరెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను విడుదల చేశారు. జూన్ 4వ తేదీ నుంచి 12వ తేదీ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాలు, అబద్ధపు హామీలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిన నేటి చంద్రబాబు. మహానాడు కార్యక్రమంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద విమర్శలు తప్ప రాష్ట్ర అభివృద్ధి లేదు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానన్న హామీ ఏమైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలానికి సంబంధించి నాయకులు కౌతాళం మండల కన్వీనర్ ప్రహల్లాద ఆచారి, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి,ఉరుకుంద మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజు గౌడ్, మాజీ హై స్కూల్ చైర్మన్ వడ్డే రాముడు, మరియు నాలుగు మండలాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల్లో దళితులపై జరుగుతున్న దాడులపై ఎస్సీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం ఇచ్చిన

- న్యాయవాది రవికుమార్



**పుట్టపర్తి: జూన్ 03:** ప్రజా జ్యోతి న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: ఉమ్మడి జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను హత్యలను దళితుల భూములను భూ అక్రమణచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి దళిత సామజిక ఉద్యమకారుడు రవికుమార్ డిమాండ్ చేస్తూ పుట్టపర్తి జిల్లా కు విచ్చేసిన షెడ్యూల్ కులాల కమిషన్ చైర్మన్ జవహర్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన దళిత సామాజిక ఉద్యమకారుడు రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి అనంత సత్యసాయి జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను హత్యలని భూ ఆక్రమణలను అరికట్టాలని అదేవిదంగా గుడిబండ మండలం మందలపల్లికు చెందిన విజయభాస్కర్ హత్యకు కారక్యులైన వారిపై చర్యలు చేపట్టి వారికుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం నష్టపరిహారం భూమి ఇప్పించి వారి కుటుంబానికి న్యాయం చేసి ఉమ్మడి జిల్లాలో దళిత భూములకు రక్షణ కల్పించాలని మాట్లాడటం జరిగింది

# విద్యార్థులకు రుచికరమైన, పోషకాలతో కూడిన ఆహారం అందించడమే లక్ష్యం

హొళగుందలో సి సి హెచ్ లకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' మండల స్థాయి శిక్షణ

పాల్గొన్న ఎంఈఓ-2 కబీర్ సాబ్,విద్యాశాఖ అధికారులు మరియు సిబ్బంది





**హొళగుంద, జూన్ 03, ప్రజా జ్యోతి న్యూస్ -** హొళగుంద మండల కేంద్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పనిచేస్తున్న మండల స్థాయి వంటమనుషులు, సహాయకులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి - 2 పి.కబీర్ సాబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన**

ఈ సందర్భంగా అధికారులు వంట మనుషులకు, సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. పాఠశాల విద్యార్థులకు అందించే భోజనం అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో, ప్రభుత్వ నిర్దేశిత పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేయాలని స్పష్టం చేశారు. ఆహార నాణ్యత విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని సిద్ధం చేయడం. పరిశుభ్రత వంటశాల (కిచెన్ షెడ్) పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వంట చేసే వారి వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించడం. ప్రాయోగిక వివరణ విద్యార్థులకు భోజనం వడ్డించే సరైన విధానం, అందరికీ సమానంగా ఆహారాన్ని పంపిణీ చేయడం, మరియు భోజన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మండలంలోని సీసీహెచ్‌లు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. అధికారులు అందించిన విలువైన మార్గదర్శకాలు, సూచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఎంఈఓ-2 పి. కబీర్,మండల విద్యాశాఖ ట్రైనర్లతో పాటు కేజీబీవీ,సీఆర్‌టీలు, సీఆర్‌ఎంటీలు డీటీపీ మరియు ఎంఐఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన భీమలింగేశ్వర కాలనీని ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి




**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఆలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భీమలింగే శ్వర కాలనీని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తమ్ముడిని. గుంతకల్లు పట్టణ ప్రజలకు 24ఐ7 అందుబాటు లో ఉంటాను. మీకు ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి. వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా పరిష్కరించేలా కృషి చేస్తాం" అని తెలిపారు. అలాగే ఎన్నికల అనంతరం నిర్వహించిన 'శుభోదయం' కార్యక్రమం ద్వారా పట్టణంలో ని ప్రతి వార్డు, ప్రతి వీధిని సందర్శించి ప్రజల సమస్యల ను ప్రత్యక్షంగా తెలుసుకున్నా మని చెప్పారు. ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామని, గుంతకల్లు పట్టణంలో రూ.50 కోట్ల వ్యయంతో ఆధునిక డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అదేవిధంగా కొన్ని వార్డులకు రిజర్వాయర్ ద్వారా తాగునీరు అందించేం దుకు పైప్‌లైన్ నిర్మాణ పనులు కూడా చేపట్టినట్లు వివరించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, భీమలింగే శ్వర కాలనీతో పాటు కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీ లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# మాదిగ సమాజ చైతన్యానికి "గో టు విలేజ్"

**హోళగుందలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ కార్యాచరణ సిద్ధం**



**హోళగుంద, జూన్ 3, ప్రజా జ్యోతి న్యూస్ -** దమాదిగ సమాజ అభ్యున్నతే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృత స్థాయిలో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పీ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. హోళగుంద మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో "గో టు విలేజ్" కార్యక్రమంపై విస్తృతంగా చర్చించి, దానికి సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా కొనసాగుతున్న వివక్ష, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటూ మాదిగ సమాజం విద్య, సంఘటిత శక్తి, మరియు సామాజిక చైతన్యంతోనే ముందుకు సాగగలదని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా కార్యక్రమ కార్యాచరణను వివరించారు.

**సమస్యల గుర్తింపు**

మండలంలోని ప్రతి గ్రామంలోని మాదిగవాడకు చేరుకుని, ప్రతి గడపను సందర్శిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం.

**అవగాహన కల్పన**

ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలకు అవగాహన కల్పించడం.

**విద్యకు ప్రాధాన్యత**

మాదిగ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందంజలో నిలిచేలా ప్రోత్సహించడం.

**మహిళా సాధికారత**

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన సమాజాన్ని సంఘటితం చేస్తూ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం.

**రూట్ మ్యాప్ ఖరారు**

ఈ నెల 6వ తేదీ నుండి మండల వ్యాప్తంగా "గో టు విలేజ్" కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామాల వారీగా కార్యాచరణ అమలు చేయడానికి రూట్ మ్యాప్‌ను నాయకులు ఖరారు చేశారు. ప్రతి మాదిగవాడలో సమావేశాలు నిర్వహించి సామాజిక మార్పుకు బాటలు వేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కెంచప్ప, ఎం.ఎస్.పీ మండల అధ్యక్షులు దేవప్ప, జిల్లా కమిటీ సభ్యులు పక్కిరప్ప, ఆలూరు నియోజకవర్గ కో-ఇన్‌చార్జి మల్లికార్జున, డివిజన్ నాయకులు వెంకటేష్, మండల కమిటీ సభ్యులు వెంకటేష్, గోవర్ధన్, దుర్గాప్రసాద్, తిక్కప్ప, మల్లి, నగేష్, రుతి, బసవరాజు, రమేష్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి

--మురళీ కృష్ణంరాజు సేవా కార్యక్రమాలను అభినందించినజగన్

**కాకినాడ జిల్లా జూన్ 03 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు,మాజీ సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,నారాయణరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు పార్టీ కార్యక్రమాలు,నియోజకవర్గ అంశాలపై చర్చిం చినట్లు తెలు స్తోంది. అలాగే ప్రత్తిపాడు నియోజ కవర్గంలో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ముదునూరి మురళీ కృష్ణంరాజు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి అభినందించినట్లు మురళీ కృష్ణంరాజు క్యాంపు కార్యాలయం తెలిపింది



## పిఠాపురం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా జనసేన

# అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్క్ రాజకీయం







**గొల్లప్రోలు సూరీడు చెరువు వద్ద శరవేగంగా సాగుతున్న వాకింగ్ ట్రాక్ పనులు**

**గొల్లప్రోలు గతంలో ఎన్నడూ లేని విధంగా మారుతున్న నియోజకవర్గ రూపురేఖలు**

**స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్న హర్షాతిరేకాలు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**పిఠాపురం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతున్నారు. ఆయన ఆదేశాలు, ప్రత్యక్ష పర్యవేక్షణలో నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. ఇందులో భాగంగానే గొల్లప్రోలు టౌన్ పరిధిలోని చారిత్రాత్మక సూరీడు చెరువు ఆధునీకరణ పనులు ప్రస్తుతం శరవేగంగా ముందడుగు వేస్తున్నాయి.

**శరవేగంగా వాకింగ్ ట్రాక్ పనులు**

గొల్లప్రోలు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళల్లో నడక సాగించే వారి కోసం సూరీడు చెరువు చుట్టూ అత్యాధునిక వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి, నిధుల మంజూరుతో పాటు పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇక్కడ పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి.

**గత పాలకుల నిర్లక్ష్యం.. పవన్ కళ్యాణ్ చొరవ**

ఈ అభివృద్ధి పనులపై స్థానిక ప్రజలు, జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చారని, ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం తప్ప గొల్లప్రోలు పట్టణ రూపురేఖలను మార్చడానికి ఏ ఒక్కరూ శాశ్వత చర్యలు తీసుకోలేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు. కానీ పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారని కొనియాడారు. సూరీడు చెరువు వాకింగ్ ట్రాక్ నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఇదొక పెద్ద వరంగా మారుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**మాకు శాశ్వత ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్**

ఈ సందర్భంగా స్థానిక పట్టణ వాసులు మాట్లాడుతూ.. "పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కేవలం పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని రుజువైంది. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిగా ఆయన అందిస్తున్న పాలన అద్భుతం. భవిష్యత్తులో కూడా మాకు శాశ్వత ఎమ్మెల్యేగా కొణిదల పవన్ కళ్యాణ్ ఉండాలని, ఉంటారని మేము బలంగా ఆకాంక్షిస్తున్నాము" అని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో పిఠాపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని స్థానిక నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు టౌన్ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ,మొగలి రాజా, తలారి కామరాజు , పేకేటి సుబ్రహ్మణ్యం, దండు వీరబాబు, బలిరెడ్డి గంగబాబు, అక్కిరెడ్డి శ్రీనివాస్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాల ప్రజల గుండెల్లోంచి శిల్పా కుటుంబాన్ని

# ఎవరు చెరిపేయలేరు..! మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి






**నంద్యాల:జూన్=03 ప్రజాజ్యోతి** అధికారం ఉంది కదా అని సేవా కార్యక్రమాలను అడ్డుకుంటారా మాకు మళ్లీ ఒక రోజు వస్తుంది.. ప్రజల దీవెనలు మాకున్నాయి! నంద్యాల ప్రజల గుండెల్లోంచి శిల్పా కుటుంబాన్ని ఎవరూ చెరిపేయలేరు..! అధికారం ఉంది కదా అని అడ్డుకుంటే.. సేవ ఆగిపోదు..! నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి భావోద్వేగ వ్యాఖ్యలు ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారాయి. "మాకు మళ్లీ ఒక రోజు వస్తుంది.. ప్రజల దీవెనలు మాకున్నాయి" అంటూ ఆయన ప్రత్యర్థులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. రాజకీయాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. అధికారాలు మారుతుంటాయి. కానీ, పేదవాడి ఆకలి, పేదింటి మహిళ కష్టం ఎప్పుడూ ఒకేలా ఉంటాయి. నంద్యాల నడిబొడ్డున గత 16 ఏళ్లుగా నిరంతరంగా సాగుతున్న శిల్పా సేవాసమితి ప్రస్థానంలో ఇప్పుడు రాజకీయ అడ్డంకులు కలకలం రేపుతున్నాయి. శిల్పా మహిళా సహకార బ్యాంక్ ద్వారా అర్హులైన 141 మంది పేద మహిళలకు.. దాదాపు 24 లక్షల 58 వేల రూపాయల రుణాల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు నంద్యాల ప్రజల మనసులను తాకుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ "నంద్యాల ప్రజల మనసుల్లోంచి శిల్పా కుటుంబాన్ని ఎవ్వరూ చెరిపేయలేరు. మాకు మళ్లీ ఒక రోజు వస్తుంది. అధికారం ఉంది కదా అని మేము చేస్తున్న సేవా కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. భగవంతుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో మేము ముందుకు వెళ్తాం అన్నారు. కక్ష సాధింపు చర్యలా? లేక కావాలనే అడ్డుకుంటున్నారా? టెక్కె మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్‌లో గత 16 ఏళ్లుగా శిల్పా సహకార్, శిల్పా మహిళా సహకార్ బ్యాంక్, నంది రైతు పెస్టిసైడ్స్ నడుస్తూ.. పేదలకు, రైతులకు అండగా నిలుస్తున్నాయి. 1987లో కట్టిన ఆ బిల్డింగులు, దాదాపు 23 ఏళ్ల పాటు శిథిలావస్థలో ఉంటే.. వాటిని సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి, క్రమం తప్పకుండా అద్దెలు కడుతూ సేవ చేస్తుంటే.. ఇప్పుడు వాటిని ఖాళీ చేయించేందుకు, ఈనెల 9న బహిరంగ వేలం వేసేందుకు నోటీసులు ఇవ్వడంపై శిల్పా రవిరెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా.. పేదలకు చేసే సేవలను ఆపే ప్రసక్తే లేదని శిల్పా రవిరెడ్డి స్పష్టం చేశారు. రుణాలు అందుకున్న మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే వరకు తమ వంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్లు హరిలీల, లక్ష్మీనారాయణ ,మహిళలు పాల్గొన్నారు. అధికార బలం ముందు.. పేదల ఆశీస్సుల బలం గెలుస్తుందా? శిల్పా కుటుంబం నంద్యాల ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానాన్ని ప్రత్యర్థులు చెరపగలరా? కాలమే సమాధానం చెప్పాలి..!

## మెగా డీఎస్సీపై వైసీపీ అండగాళ్ల రాజకీయం

# సిగ్గుచేటు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు జూన్ 03(ప్రజాజ్యోతి):** మెగా డీఎస్సీ--2025 నియామక ప్రక్రియపై పెనుమోపస్తున్న వైఎస్సార్సీపీ నేతల విమర్శలను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి తీవ్రంగా ఖండించారు. వేలాది మంది అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర డీఎస్సీ ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేయడం, యువతలో అనుమానాలు రేకెత్తించడం వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరడానికి నిదర్శనమని అన్నారు. గతంలో డీఎస్సీ నిర్వహణలో పూర్తిగా విఫలమైన వైసీపీ ప్రభుత్వం, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా చేపడుతున్న 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను అడ్డుకోవాలని ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.దపేపర్ లీకేజీలు, అవకతవకలు, అనిశ్చితి వంటి అంశాలతో విద్యార్థుల భవిష్యత్తును గతంలో దెబ్బతీసిన వైసీపీ పాలనను ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీట్) విధానంలో పరీక్షలు నిర్వహించడం ద్వారా రెస్పాన్స్ షీట్లు, మార్కులు, మెరిట్ జాబితాలను పారదర్శకంగా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. అయినప్పటికీ వైసీపీ నేతలు అసత్య ప్రచారాలతో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నియామక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేదని, ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లాభాల కోసం అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకుని, నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా వైసీపీ వ్యవహరించాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సాగుతున్న ఇలాంటి తప్పుడు ప్రచారాలను నిరుద్యోగ యువత, విద్యార్థులు, ఉపాధ్యాయ అభ్యర్థులు నమ్మవద్దని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ, పారదర్శక నియామకాలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రతిభ ఆధారిత నియామకాలను అమలు చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు.



## ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుదాం

**---ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పిలుపు**

**జూన్ 4 నుండి 12 వరకు నిరసన కార్యక్రమాలను**

**విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపు**



**ఆలూరు/హోళగుంద,జూన్ 3,ప్రజా జ్యోతి న్యూస్ –** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, మేనిఫెస్టో వాగ్దానాలను అమలు చేయని ప్రభుత్వ విధానాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేయనున్నట్లు ఆలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బుసినే విరుపాక్షి స్పష్టం చేశారు.బుధవారం ఆలూరు పట్టణంలోని ఆర్ బి గెస్ట్ హౌస్ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 4 నుండి 12 వరకు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను ఆలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమాల్లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు (జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు), మాజీ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యాంశాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## హొళగుందలో నేడు వైసీపీ బూత్ ఏజెంట్లకు అవగాహన సదస్సు

**పాల్గొననున్న ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి**



**హొళగుంద,జూన్ 3, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో రేపు ఉదయం 10:00 గంటలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులంతా హాజరు కావాలని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ షఫీ ఉల్లా పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్స్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కన్వీనర్లు,కో-కన్వీనర్లు,వివిధ స్థాయిల కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే బి.వి.ఆర్. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మృతిరాలుకు నివాళులర్పించిన కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె :జూన్=03 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం గుండ్ల సింగవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కాటసాని దస్తగిరి రెడ్డి భార్య కాటసాని లక్ష్మీదేవి(వయసు 55 సంవత్సరాలు) అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని స్వగ్రామానికి వెళ్ళి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి .అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కాటసాని లక్ష్మీ రామిరెడ్డి, కాటసాని శివారెడ్డి, అట్ల రామచంద్రారెడ్డి, కే. తులసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో టీడీపీ క్లస్టర్ -2 స్థాయి సమావేశం

**- మండల అధ్యక్షులు కాసింవలి**



**నందవరం జూన్ 03 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు,నందవరం మండల కేంద్రంలోని బుధవారం క్లస్టర్ -2 యూనిట్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందిని టిడిపి మండల అధ్యక్షులు కాసిం వలి అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో పార్టీ కార్యక్రమాలు,గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు,గ్రామ సమస్యలు పరిష్కరించుకోవడం చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇన్చార్జిలు,యూనిట్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు హాలో హాలహార్వి ఎర్రన్న, నాగరాజు, జగ్గాపురం నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలు రైతన్నకు మంచి లాభదాయకం

ఎంపీడీవో రామచంద్రారెడ్డి



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 3** బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని అర్హులైన పేద, చిన్న మరియు సన్నకారు రైతులు తమ భూముల్లో పండ్ల తోటల పెంపకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్) ద్వారా 2026-27 సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలని బుధవారం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో రామచంద్ర రెడ్డి తెలియజేశారు. అర్హులైన రైతులు డ్రైల్యాండ్ హార్టికల్చర్ లేదా ఈజీఎస్ ం ఎంఐపి పథకాల క్రింద మామిడి, జామ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.దరఖాస్తుతో పాటు పాస్‌బుక్ నకలు, 1- బి చిన్న/సన్నకారు రైతు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జాబ్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, భూమి ఫోటోలు, సాయిల్ టెస్టింగ్ కార్డు మరియు ఇతర సంబంధిత పత్రాలను జతపరచాలి.రైతులు సమీప గ్రామ సచివాలయం, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లేదా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారాలను పొందవచ్చు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన తెలిపారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన- కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప



**ఎమ్మిగనూరు జూన్ 03(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో ఎర్రకోటలో గ్రామం లో జరిగిన దాడిలో గాయపడ్డ టీడీపీ కార్యకర్త కురువ నాగేష్,కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యులను ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దేవేంద్రప్ప, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ మల్లయ్య, రామకృష్ణ లు మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న గొడవలకు అగ్రకులాలు చిచ్చు పెడుతున్నారు జాగ్రత్త, అధికారం కోల్పోయినా వైసీపీ నాయకుల తీరు మారలేదని, ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో బీసీల ఏకతాటిపై ఈ పెత్తందార వ్యవస్థను కుదేలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కే వెంకటేష్,టీడీపీ కార్యకర్తలు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరించిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి




**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** గడిచిన రెండేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా,ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వైఖరిపై ప్రజలకు వివరిస్తూ, వైకాపా అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్లు నియోజక వర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకట రామిరెడ్డి పిలుపుతో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం వైవీఆర్ క్యాంప్ కార్యాలయంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి చేతుల మీదుగా పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల, పట్టణ అధ్యక్షులు వార్డ్ మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగల నియోజకవర్గ అధ్యక్షులు సభ్యులు గ్రామ, వార్డ్ అధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచులు, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయడం జరిగింది.

## పిడుగుపాటుకు 14 గొర్రెలు మృతి



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జూన్ 3** బ్రహ్మంగారి మఠం మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ వెంకటసుబ్బయ్య అనే గొర్రెల యజమానికి సంబందించిన 14 గొర్రెలు మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులకు పిడుగు పాటుకు మృతి చెందాయి. బుధవారం ఉదయం గొర్రెల మందలోకి వెళ్లిన వెంకటసుబ్బయ్య 14గొర్రెలు మృతి చెంది ఉండడం పై కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కడప జిల్లా ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి వచ్చేవి అందేలా చూస్తాము అని హామీ ఇచ్చారు. గొర్రెల యాజమాని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# పవన్ కల్యాణ్ పై విమర్శలు రాజకీయ దివాళా కోరుతనమే

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ !!**




**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)**ంఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ ఘాటుగా విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, మందుల శామ్యూల్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పవన్ కల్యాణ్ లక్ష్యంగా చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెంకే జగదీష్ మాట్లాడుతూ, రాష్ట్రాల అభివృద్ధి, పరిపాలన, ప్రజా సంక్షేమ అంశాలపై చర్చ జరగాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దూషణలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిపై ఆధారరహిత ఆరోపణలు చేయడం ద్వారా కొందరు రాజకీయ నాయకులు తాత్కాలిక ప్రచారం పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి నుంచి సామాజిక బాధ్యత, పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారని, అలాంటి మా నాయకుడిపై అసత్య ప్రచారం చేయడం వెనుక రాజకీయ స్వార్థం తప్ప మరే ఉద్దేశ్యం కనిపించడం లేదని పేర్కొన్నారు. తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నాయకులు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై అనవసరంగా స్పందించడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్ర ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడిపై మరో రాష్ట్రానికి చెందిన నేతలు అవాకులు, చవాకులు పేలడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతుందని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన శాఖల ద్వారా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరువవుతున్నాయని జగదీష్ పేర్కొన్నారు. అలాంటి సమయంలో రాజకీయంగా ఎదుర్కోలేని నాయకులు వ్యక్తిగత విమర్శల ద్వారా వార్తల్లో నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు రాజకీయ ఆరోపణలను కాకుండా నాయకుల పనితీరును గమనిస్తున్నారని, అందువల్ల అసత్య ప్రచారాలకు ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. పవన్ కల్యాణ్ పై విమర్శలు చేసే ముందు ఆయన ప్రజా జీవితంలో చేసిన సేవలు, విపత్తుల సమయంలో అందించిన సహాయం, యువతలో కలిగించిన చైతన్యం, రాజకీయాల్లో తీసుకొచ్చిన మార్పులను గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల మద్దతుతో ఎదిగిన నాయకుడిని విమర్శల ద్వారా బలహీనపరచాలని చేసే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని, అలాంటి రాజకీయ ధోరణిని ప్రజలే తిప్పికొడతారని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ అవి అంశాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారడం సమాజానికి మంచిది కాదని పెంకే జగదీష్ పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సంబంధిత నాయకులకు సూచించారు. ప్రజాస్వామ్యంలో హుందాతనం, పరస్పర గౌరవం అత్యంత ముఖ్యమని, వాటిని విస్మరించి చేసే రాజకీయ వ్యాఖ్యలు చివరకు ప్రజల ఛీత్కారానికి గురవుతాయని హెచ్చరించారు.

# మాట ఇచ్చారు.. మూడేళ్ల నీటి కష్టాలు తీర్చారు!

**లక్ష్మీపురం గ్రామస్తుల అండగా నిలిచిన కణితి మధు బృందం**

**మూడేళ్లుగా నిలిచిపోయిన తాగునీటి సమస్యకు పరిష్కారం**

**ప్రజల సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం: కణితి మధు**



**ఎటపాక, జూన్ 03 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామస్తులు గత మూడేళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన తెలుగుదేశం పార్టీ నాయకులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైవే విస్తరణతో తలెత్తిన సమస్య లక్ష్మీపురం గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ పనుల సందర్భంగా మూడేళ్ల క్రితం తాగునీటి పైప్‌లైన్ కనెక్షన్లు తొలగించబడ్డాయి. అప్పటి నుంచి గ్రామానికి సరైన తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కోసం రోజూ అవస్థలు పడాల్సి రావడంతో గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదు. చొరవ తీసుకున్న టిడిపి నాయకులు గ్రామ ప్రజల సమస్యను గుర్తించిన తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, లక్ష్మీపురం పంచాయతీ కమిటీ సభ్యులతో కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి అధికారులను, కాంట్రాక్టర్లను కలిసి సమస్య తీవ్రతను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దగ్గరుండి పనులు పర్యవేక్షణ అధికారులతో చర్చించడమే కాకుండా, పైప్‌లైన్ పునరుద్ధరణ పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ నాయకులు దగ్గరుండి పనులు బుధవారం పూర్తి చేయించారు. దీంతో మూడేళ్లుగా నిలిచిపోయిన తాగునీటి సరఫరా పునరుద్ధరించబడగా, గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరాయి. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. గ్రామస్తుల హర్షం తమ సమస్యను గుర్తించి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించిన కణితి మధు, లక్ష్మీపురం పంచాయతీ కమిటీ సభ్యులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

# విద్యార్థి సంఘం పై తప్పుడు ప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలి పి డి ఎస్ యు

**ఆధారాలు లేని ఆరోపణలతో విద్యార్థి ఉద్యమాలను అణగదొక్కలేరు**

**విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘాలపై దుష్ప్రచారం ఆపాలి**




**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) సంఘాలపై దుష్ప్రచారం ఆపాలని బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాల యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంలో పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడు తూ గుంతకల్లు పట్టణంలో మొన్నటి మే 30 న శనివారం రోజు పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సక్సెస్ ప్లే హై స్కూల్ దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా సరైన మౌలిక సదుపాయాలు లేవు అని. అదేవిధంగా ఆడుకోవ డానికి ప్లే గ్రౌండ్ కూడా లేని పక్షం ఉందని. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున గుంతకల్లు పట్టణంలో స్థానిక డిఎస్పి కి, అదేవిధంగా టూ టౌన్ ఎస్ఐ కి, గుంతకల్లు రెవెన్యూ అధికారి ఆర్డీవో కి, గుంతకల్లు పట్టణంలో పిడిఎస్యు అనే విద్యార్థి సంఘం నాయకులు వి.వినోద్ మా స్కూలు మీద వ్యక్తిగత కక్షపూరితంగా వ్యవహరిస్తు కొంతమంది విద్యార్థులను ఉసిగొలిపి మా యొక్క స్కూల్ మీద ధర్నా చేయడా నికి పంపించడం జరిగింది అని అధికారులకు స్కూల్ కరస్పాండెంట్ వినతిపత్రం జరిగింది. ఈ యొక్క వినతి పత్రంను మేము ప్రగతిశీల ప్రజాస్వా మ్య విద్యార్థి సంఘం గా తీవ్రంగా ఖండిస్తున్నాం. భవిష్యత్తులో గుంతకల్లు పట్టణంలో పట్టణ వ్యాప్తంగా ఏ ఒక్క ప్రైవేట్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న టువంటి యొక్క ప్రైవేట్ స్కూల్ యొక్క లోపాలు అన్నిటిని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఆ యొక్క స్కూల్ మీద చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమా లకు శ్రీకారం చుడుతామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బి.మధు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్, పట్టణ నాయకులు సాయి, అఖిల్, తరుణ్, మల్లీ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# పోలవరం పరిహారంలో 'స్థానికత' మెలికతో నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు!

**సాంకేతిక లోపాలు, అధికారుల వైఫల్యాల భారాన్ని నిర్వాసితులపై నెడతారా?**

**ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరిగినా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదు!**

**పల్లపు వెంకట్. సిపిఎం**




**చింతూరు మే 3 ప్రజాజ్యోతి** ఇక్కడే పుట్టాం.. ఇక్కడే పెరిగాం.. వరదల్లో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డాం.. ఇప్పుడు పరిహారం అడిగితే స్థానికత నిరూపించుకోమంటారా?" అంటూ పోలవరం నిర్వాసితులు కన్నీరుమున్నీరవుతుంటే ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు. వెంకట్, జిల్లా కమిటి సభ్యులు సీసం. సురేష్ తీవ్రంగా ఖండించారు. పత్రికలలో వచ్చిన కథనాల ప్రకారం 2022లో వచ్చిన గోదావరి, శబరి నదుల వరదల వల్ల చింతూరు డివిజన్‌లోని 32 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అప్పట్లో వాలంటీర్ల ద్వారా మొబైల్ యాప్ ఆధారంగా కుటుంబ వివరాల నమోదు (ఎస్ ఇ ఎస్ సర్వే) చేశారు. కానీ, సర్వే సమయంలో ఉపాధి కోసం వలస వెళ్లిన వారిని, వరదల వల్ల తాత్కాలికంగా ఇళ్లు వదిలి వెళ్లిన వేలాది మందిని జాబితా నుండి తొలగించారు. ఇప్పుడు విడుదల చేసిన రెండు జాబితాల్లోనూ అర్హులైన వేలాది మంది పేర్లు లేకపోవడం అధికారుల, సాంకేతిక పరిజ్ఞానం యొక్క వైఫల్యమేనని సిపిఎం స్పష్టం చేస్తోంది. 2013 భూసేకరణ చట్టం (లార్ యాక్ట్ , 2013) ఏం చెబుతోంది "భూసేకరణ, పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం – 2013" (రైట్ టూ ఫెయిర్ కాంపిన్సేషన్ అండ్ ట్రాన్సపారెన్సీ ఇన్ ల్యాండ్ యాకక్విసిషన్ , రెహబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ యాక్ట్ 2013) ప్రకారం ముంపునకు గురయ్యే ప్రాంతంలో నివసించే ప్రతి ఒక్కరికీ (భూమి ఉన్నా లేకపోయినా, కేవలం జీవనోపాధి కోల్పోయినా) పునరావాస ప్యాకేజీ (ఆర్ ఆర్) అందించడం ప్రభుత్వ బాధ్యత. సర్వే సమయంలో నిర్వాసితుడు గ్రామంలో అందుబాటులో లేడనే ఒకే ఒక్క కారణంతో చట్టబద్ధమైన హక్కును కాలరాయడం నేరం అవుతుందని వారు అన్నారు. లిసాంకేతిక లోపాలు -నిర్వాసితులపై శిక్షా యాప్ ఆధారిత సర్వే లోపాలు: 2022లో నెట్‌వర్క్ సరిగ్గా లేని ఏజెన్సీ ప్రాంతాల్లో వాలంటీర్ల యాప్ ద్వారా చేసిన సోషియో-ఎకనామిక్ సర్వే ( ఎస్ ఈ ఎస్ ) లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయి. బయోమెట్రిక్ లోపాలు, డేటా మిస్సింగ్, సర్వర్ డౌన్ వంటి కారణాల వల్ల వేలాది మంది డేటా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. భౌగోళిక సరిహద్దుల నిర్లక్ష్యం:ముంపు గ్రామాల సరిహద్దులను (ఎఫ్ ఆర్ ఎల్ – ఫుల్ రిజర్వాయిర్ లెవెల్) శాస్త్రీయంగా నిర్ధారించకుండా, కేవలం ఆన్‌లైన్ డేటాను మాత్రమే నమ్ముకోవడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న అసలైన బాధ్యులకు అన్యాయం జరుగుతోంది. దరఖాస్తులను పరిశీలించడానికి 6 నెలల సమయం పడుతుందని చెప్పడం నిర్వాసితులను మానసిక క్షోభకు గురిచేయడమే అవుతుంది. 'స్థానికత' నిర్ధారణకు రెవెన్యూ, పోలీస్ విచారణ ఎందుకు నిర్వాసితుల స్థానికతను నిరూపించడానికి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంతో విచారణ జరిపించాలనుకోవడం నిర్వాసితులను నేరస్థుల్లా చూడటమే. గ్రామ సభల తీర్మానాలే పరమావధిగా ఉండాలి. పంచాయతీ రాజ్ చట్టం మరియు 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో 'గ్రామసభ' సర్వోన్నతమైనది. గ్రామంలో ఎవరు ఉంటున్నారో అక్కడి ప్రజలకు, గ్రామ పెద్దలకు తెలుసు. కాబట్టి పోలీస్ విచారణలు ఆపి, గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించాలి. ప్రాజెక్ట్ డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీ (పిడిఎఫ్) నిర్ధారణలో మోసం: అధికారుల లెక్కల ప్రకారం కేవలం 10,883 మంది మాత్రమే పిడిఎఫ్ లో ఉన్నట్లు చూపుతున్నారు. కానీ వాస్తవంగా ముంపునకు గురవుతున్న జనాభా అంతకంటే రెట్టింపు ఉంది. ఉపాధి కొరకు వలస వెళ్లిన వారిని మినహాయించడం చట్టవిరుద్ధం. చట్టం ప్రకారం వలస వెళ్లిన కూలీలకు కూడా పునరావాసం కల్పించాలి. 2027 ఫిబ్రవరి నాటికి పునరావాస కేంద్రాలకు తరలిస్తామని చెబుతున్న అధికారులు, అంతకంటే ముందే అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జి .ఓ .ఎమ్మెస్ . నెంబర్ . 68 (లాండ్ అక్విజిషన్ ఆర్డర్) మరియు 2013 చట్టం ప్రకారం ముంపు బాధితులందరికీ ఒకే విడతగా రూ.10 లక్షల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ, సాంకేతిక లోపాలున్న యాప్ డేటాను పక్కన పెట్టి, భౌతిక పరిశీలన (ఫిసికల్ వెరిఫికేషన్) గ్రామ సభల ఆమోదం ద్వారా కొత్త జాబితాను తక్షణమే సిద్ధం చేయాలనీ,?దరఖాస్తుల పరిశీలన పేరుతో 6 నెలల కాలయాపన చేయకుండా, యుద్ధప్రాతిపదికన ప్రత్యేక అధికారులను నియమించి నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలనీ, ఏ ఒక్క నిర్వాసిత కుటుంబానికి అన్యాయం జరిగినా, చింతూరు ప్రాజెక్ట్ ఆఫీస్ (ఐ టీ డి ఎ) ముట్టడి మరియు రహదారుల దిగ్బంధనానికి సిపిఎం వెనకాడదనీ వారు హెచ్చరించారు. ?రాజకీయ నాయకులు, పార్టీలు, ఆదివాసి సంఘాలు, మేధావులు సర్వస్వం కోల్పోతున్న ఈ ప్రాంత ప్రజల పక్షాన నిలబడాలని సిపిఎం పిలుపునిస్తోంది. అధికారులు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి చట్ట ప్రకారం నడుచుకోవాలని డిమాండ్ చేశారు.

# గజ్జనపూడి ఉపాధి హామీ పనుల్లో అక్రమాల ఆరోపణలు

**--ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై గ్రామస్థుల తీవ్ర ఆరోపణలు**

**--మస్టర్ రోల్స్,హాజరు నమోదులు,జాబ్ కార్డుల వ్యవహారంపై విచారణకు డిమాండ్**



**కాకినాడ జిల్లా జూన్ 3 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో వీబీ జీరాంజీ (ఉపాధి హామీ) అమలుపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ,పథకం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు గ్రామస్థులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.ఉపాధి శ్రామికులు తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలకు నిజంగా శ్రమించి పనిచేసే కూలీలకు బదులుగా ఫీల్డ్ అసిస్టెంట్‌కు సంబంధించిన బంధువులు, సన్నిహితులు, అనుచరులను ఆటోలలో పనుల ప్రదేశాలకు తరలిస్తున్నారని ఆరోపించారు.అక్కడ కొద్దిసేపు మాత్రమే ఉండి హాజరు నమోదు చేయించుకుని,పనులు చేసినట్లుగా మస్టర్ రోల్స్‌లో నమోదు చేసి,అనంతరం వారిని తిరిగి ఇళ్లకు పంపిస్తున్నారని వాపోయారు.మరోవైపు మండుటెండల్లో గంటల తరబడి కష్టపడి పనిచేస్తున్న నిజమైన కూలీలు మాత్రం తగిన గుర్తింపు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాస్తవంగా శ్రమించిన కూలీలకు, కేవలం హాజరు నమోదుతోనే పనులు చేసినట్లుగా చూపబడుతున్న వారికి ఒకే విధంగా వేతనాలు చెల్లించడం అన్యాయమని విమర్శిస్తున్నారు.అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా కొందరి జాబ్ కార్డులను తొలగిస్తున్నారని,కొత్త జాబ్ కార్డుల కోసం వచ్చిన పేదలను వారి కులాల పేర్లతో అవమానకరంగా సంబోధిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి ఇటువంటి ప్రవర్తన ప్రభుత్వ సేవల స్ఫూర్తికి విరుద్ధమని,దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.గ్రామంలో జరుగుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,మస్టర్ రోల్స్,హాజరు నమోదులు,పనుల ప్రదేశాల్లోని వాస్తవ పరిస్థితులు, కూలీల వివరాలు,జాబ్ కార్డుల జారీ మరియు తొలగింపు ప్రక్రియలపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ఉపాధి హామీ పథకం పారదర్శకంగా అమలు అయ్యేలా చూడాలని కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజావంచనకు రెండేళ్లు

**-ముద్రగడ గిరిబాబు తీవ్ర విమర్శలు**

**--"వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ఆవిష్కరణ**



**కాకినాడ జిల్లా జూన్ 03(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడిలోని ముద్రగడ గిరిబాబు నివాసంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో రూపొందించిన నిరసన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించగా,మండల కన్వీనర్లు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలతో రాష్ట్రాన్ని మోసం చేసిందని నాయకులు తీవ్రంగా విమర్శించారు. జూన్ 4 నుంచి 12 వరకు నిరసన కార్యక్రమాల షెడ్యూల్ ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ జూన్ 4 నుంచి 12 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.జూన్ 4న మండల కేంద్రాల్లో టీడీపీ మేనిఫెస్టో ప్రతులు, హామీ బాండ్లు,అబద్ధపు ప్రకటనల కాపీలను దహనం చేసే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ 8న కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో ప్రత్యేక టౌన్ హాల్ సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 12న భారీ ర్యాలీకి పిలుపు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరసనగా జూన్ 12న నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ముద్రగడ గిరిబాబు తెలిపారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం,శంఖవరం మండలాల వైసీపీ కన్వీనర్లు రామిశెట్టి నాని,గొల్లపల్లి సురేష్,నరాల శ్రీను,రాష్ట్ర వైసీపీ విభాగ కార్యదర్శి అడపా సోమేశ్,నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సకురు గుర్రాజు,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,నాయకులు బెహరా దొరబాబు,శేరు కృష్ణ,అల్లం ఆదినారాయణ,గొంతిరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటపై సమగ్ర విచారణ జరపాలి.

– DYFI జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్.



**ప్రజా జ్యోతి న్యూస్** డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో నియామకం జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని DYFI జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యో గులు, ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఈ రెండు సంవత్సరాలలో ఒక డీఎస్సీ మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు.నిరుద్యోగ భృతి హామీ పూర్తిగా అమలు కాలేదు అన్నారు.ఖాళీగా ఉన్న 42 వేల ఉపాధ్యాయ పోస్టుల్లో కేవలం 16 వేల ఉద్యోగాలకు మాత్రమే డీఎస్సీ ప్రకటించడం వల్ల నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు అన్నారు.అనేక వివాదాలు కోర్టు కేసులు నేపథ్యంలో పరీక్షలు నిర్వహించి అర్హుల జాబితా ప్రకటించారన్నారు. అయితే స్పోర్ట్స్ కోటా ఎంపికలు అనేక అక్రమాలు జరిగినట్లు తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయన్నారు.వీటిపై ప్రభుత్వం ఇస్తున్న వివరణ మరిన్ని సందేహాలకు కారణమైందన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక చేసిన అభ్యర్థులు కొందరిని తొలగించి వారి స్థానంలో స్పోర్ట్స్ కోటా పేరుతో మరి కొంతమందిని ఎంపిక చేసిన విధానం పలు అనుమానాలకు తావిస్తున్నది అన్నారు. కొందరు అక్రమాలకు పాల్పడి స్పోర్ట్స్ కోటా పేరుతో నకిలీ సర్టిఫికెట్లు సృష్టించారని విమర్శలు వస్తున్నాయన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వీటిపై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించడంతో పాటు అర్హులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## లంపకలోవలో వడదెబ్బతో ఉపాధి శ్రామికుడు మృతి

**-- మృతుడు గ్రామానికి చెందిన లింగంపల్లి చక్రధరరావు**



**కాకినాడ జిల్లా జూన్ 03((ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ ఆర్ఈజీఎస్) పనులు జరుగుతున్న సమయంలో విషాద ఘటన చోటుచే సుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ లింగంపల్లి చక్రధరరావు (55) విధుల్లో పాల్గొంటున్న సమయం లో ఒక్కసారిగా అపస్మారక స్థితిలో కుప్ప కూలిపో యారు. సహచర కార్మికులు వెంటనే స్పందించి ఆయనకు ప్రాథమిక చికిత్స అందించేందుకు ప్రయత్నించారు. అనం తరం మెరుగైన వైద్యం కోసం సమీప ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చక్రధరరావు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనతో సహచర కూలీలు, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇటీవలి రోజులుగా జిల్లాలో కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు,తీవ్ర ఎండల ప్రభావంతో వడదెబ్బ కారణంగానే మృతి జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు భావిస్తున్నారు. అయితే మరణానికి గల ఖచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు సమాచారం.ఘటన సమాచారం అందుకున్న ఉపాధి హామీ పథకం అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన సహాయ సహకారాలపై ఆరా తీసినట్లు తెలిసింది.ఉపాధి హామీ పనుల సమయంలో కార్మికుల కోసం తాగునీరు,నీడ విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ, ప్రస్తుత ఎండల తీవ్రత కారణంగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం.చక్రధరరావు మృతితో లంపకలోవ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.ఈ ఘటనపై అధికారులు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించగా,పూర్తి వివరాలు త్వరలో తెలియాల్సి ఉంది.ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైంది

**చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి,కోన రఘుపతి**



**బాపట్ల జూన్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను నిరాశపరిచిందని బాపట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం బాపట్లలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వలేకపోయిందన్నారు. ప్రజల ఆశలను నెరవేర్చాల్సిన ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలు, యువత, రైతులు ప్రభుత్వంపై ఆశాభంగంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ నిర్వహిస్తున్న వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో ప్రజలు, పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని కోన రఘుపతి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, బాపట్ల మండల అధ్యక్షుడు మరుప్రోలు కొండల్‌రెడ్డి, కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, బాపట్ల మండల పరిషత్ అధ్యక్షుడు చిన్నపోతుల హరిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి వడ్డుముక్కల డేవిడ్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సోహిత్, బాపట్ల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడే చందు, సోషల్ మీడియా జిల్లా సంయుక్త కార్యదర్శి గునివినీ మణికంఠరెడ్డి, పులి శీను, కటికల యెహోషువా, నక్కల పవన్‌కుమార్ యాదవ్, నత్తల రాజ్‌కుమార్, సానా మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు నియోజకవర్గం లో వున్న 12చెరువులకు నీరివ్వండి అని సీఎం చంద్రబాబు ను కోరిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు జూన్ 3 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని సచివాలయం నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకం గా కలిసి గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న 12 చెరువులకు నీరు అందించా లని తద్వారా గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్న రైతన్నలకు అండగా నిలిచి పంటలు బాగా పండించడా నికి సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరడం జరిగింది. అలాగే నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం మహానాడు సందర్భంగా ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో 'పెద్ది' సినిమా హంగామా: గోవింద్ మహల్ వద్ద జనసేన నాయకులు, మెగా అభిమానుల కోలాహలం

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**

గొల్లప్రోలు పట్టణంలో 'పెద్ది' సినిమా విడుదల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక గోవింద్ మహల్ థియేటర్ వద్ద మెగా అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి హంగామా చేశారు. థియేటర్ పరిసరాలు అభిమానుల కోలాహలంతో, "జైహో మెగాస్టార్" నినాదాలతో మారుమోగాయి.

**ముఖ్య నాయకుల సందడి:**

ఈ వేడుకల్లో గొల్లప్రోలు పట్టణ ముఖ్య జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గం ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ , గొల్లప్రోలు టౌన్ జనసేన ఇంచార్జ్ మామిడాల సూరిబాబు,బలిరెడ్డి గంగబాబు, బసా చిట్టిబాబు, పాల్గొని మెగా అభిమానులతో కలిసి సందడి చేశారు. స్థానికంగా ఎంతో మంచి బ్యాక్‌గ్రౌండ్ ఉండి, ప్రజల ఆదరణ పొందుతున్న ఈ నాయకులు థియేటర్ వద్ద ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పవర్‌ఫుల్ లీడర్స్‌గా పేరు తెచ్చుకున్న వీరు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు.

**తీన్మార్ డప్పులతో నృత్యాలు**

సినిమా విడుదల ఆనందంలో అభిమానులు థియేటర్ వద్ద తీన్మార్ డప్పుల వాయిద్యాలకు అనుగుణంగా ఉత్సాహంగా నృత్యాలు చేశారు. హీరోల భారీ కటౌట్లు, ఫ్లెక్సీలతో థియేటర్ పరిసరాలను అందంగా అలంకరించారు. అభిమానులందరూ ఒకచోట చేరి సందడి చేయడంతో గొల్లప్రోలు గోవింద్ మహల్ థియేటర్ ప్రాంగణం ఒక జాతరను తలపించింది. సినిమాకు సూపర్ హిట్ టాక్ రావడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తదుపరి పేకేటి సుబ్రమణ్యం, దండు వీరబాబు, తలారి శ్రీనివాస్,మొగలి రాజా,తలారి కామరాజు బెలిరెడ్డి నాని,నెమల రమేష్,6వ వర్డ్ ఇంచార్జి బసా రాజా,గొల్లపల్లి తేజ, సారధి రామ్, మొరాలచిట్టి సాయి, చేతులూరి అర్జున్, అరపి శ్రీను, గండే కిరణ్ , రామకృష్ణ,కర్రి ఎస్సు, రావూరి వెంకటేష్, గారిపాటి గణేష్, తదితరు జనసేన నాయకులు పాల్గొన్నారు.




# లక్ష్మీపురంలో కోడిపందాల గుట్టురట్టు.. పోలీసుల మెరుపు దాడి!

**ఎనిమిది మంది పట్టివేత.. నగదు, కోళ్లు, 7 బైక్‌లు స్వాధీనం**

**అక్రమ జూదాలపై ఉక్కుపాదం మోపిన ఎటపాక పోలీసులు**



**ఎటపాక, జూన్ 03 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని లక్ష్మీపురం గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందాలపై పోలీసులు బుధవారం సాయంత్రం మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని, పందాలకు ఉపయోగిస్తున్న రెండు కోడిపుంజులు, రూ.4 వేలు నగదు, 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం, లక్ష్మీపురం గ్రామ శివారులో జోరుగా కోడిపందాలు జరుగుతున్నట్లు చింతూరు ఏఎస్పీ బి. హేమంత్ కుమార్‌కు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే ఆయన ఆదేశాల మేరకు ఎటపాక సీఐ వి. కృష్ణ, ఎస్సై జి. అప్పలరాజు తమ సిబ్బందితో కలిసి పందాలు జరుగుతున్న ప్రాంతాన్ని చుట్టుముట్టి దాడులు నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన పందెం రాయుళ్లు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించగా, అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు ఎనిమిది మందిని పట్టుకున్నారు. దాడి సందర్భంగా పందాలకు వినియోగిస్తున్న రెండు కోడిపుంజులు, రూ.4 వేల నగదు, 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై జి. అప్పలరాజు తెలిపారు.మండలంలో చట్టవిరుద్ధంగా జూదాలు, కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో ఐపార్సపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం





**కంబదూరు, జూన్ 3 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని ఐపార్సపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై గ్రామస్తులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని ఎంపీడీవో సూర్యనారాయణను ఆదేశించడంతో అధికార యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో నీలావతి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. దీంతో బుధవారం గ్రామంలో బోరు బావి తవ్వకాలు నిర్వహించగా సమృద్ధిగా నీరు లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సరైన సమయంలో ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించారని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల దాహం తీర్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్యే తమ ప్రాంతానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు బిల్లే ప్రభాకర్, బిల్లే ప్రతాప్, వెంకటేష్ నాయక్, గోవింద నాయక్, డీలర్ శివానంద, సూర్యనారాయణ, మహాలింగ, కోటప్ప నీరుగంటి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాముల మరమ్మతుల్లో నిర్లక్ష్యం.. వర్షపు నీరు వృథా అవుతోందని ప్రజల ఆవేదన



**కంబదూరు, జూన్ 3(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు పలు చెక్‌డ్యాములు, ముల్లోకి నీరు చేరడం రైతులు, గ్రామస్తులకు ఆనందాన్ని కలిగించింది. అయితే గతంలో నిర్మించిన చెక్‌డ్యాములకు చేపట్టిన మరమ్మతులు నాణ్యతగా లేకపోవడంతో నిల్వ కావాల్సిన నీరు వృథాగా వెళ్లిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు పది సంవత్సరాల క్రితం పలు చెక్‌డ్యాముల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ పనులు సక్రమంగా జరగకపోవడం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం వాటి ప్రయోజనం పూర్తిగా అందడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఐపార్సపల్లి, మేలకుంట గ్రామాల తో పాటు మండల పరిధిలోని పలు చెక్‌డ్యాములు రాత్రి కురిసిన వర్షాలకు పరవళ్లు తొక్కినా, మరమ్మతుల లోపాల వల్ల నీరు నిల్వ కాకుండా వృథాగా వెళ్లిపోయిందని స్థానికులు తెలిపారు. లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినా ఒక్క చుక్క నీటిని కూడా నిల్వ చేయలేని పరిస్థితి నెలకొనడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెక్‌డ్యాముల పరిస్థితిని పరిశీలించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఆకాశగంగలా వచ్చే వర్షపు నీటిని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## వసతి గృహాల్లో పచ్చదనం పెంపుకు భారీ కార్యాచరణ



**బాపట్ల జూన్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను పర్యావరణ హిత, ఆరోగ్యవంతమైన ప్రాంగణాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపట్టిన నెట్ జీరో, హెల్తీ క్యాంపస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. ఈ నెల 5న జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో మొక్కల నాటటానికి సంబంధించి గుంతలు తీసే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నెట్ జీరో, హెల్తీ క్యాంపస్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో మొక్కలు నాటేందుకు తగిన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వసతి గృహాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వెంటనే అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవోలు, ఏపీవోలను ఆదేశించిన కలెక్టర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను నెట్ జీరో, హెల్తీ క్యాంపస్‌లుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పెంపు, సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటు, నెట్ మీటరింగ్ ద్వారా విద్యుత్ వినియోగం తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ, కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు, కిచెన్ గార్డెన్ల అభివృద్ధి, మురుగునీటి శుద్ధి, వర్షపు నీటి సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి నీటి బొట్టు భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో డ్వామా పీడీ విజయలక్ష్మి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీటి సరఫరా విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, నెడ్క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్, బీసీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో తేదీ లోపు జనాభా లెక్కల ప్రక్రియ పూర్తి చేయాలి

**సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలి**

**ప్రత్యేక అధికారి రాధాకృష్ణారెడ్డి**



**హాలహర్వి జూన్,3 (ప్రజా జ్యోతి):–** హాలహర్వి మండలంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా గడువులోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణారెడ్డి ఆదేశిం చారు. బుధవారం హాల హర్వి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు జనాభా లెక్కల నిర్వహణపై సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎంతో బాధ్యతగా పనిచేయాలని సూచించారు. డేటా నమోదులో ఏవైనా సాంకేతిక సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఉంటే వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వచ్చే ఆరో తేదీ లోపు మండలంలోని అన్ని ప్రాంతాల జనాభా లెక్కల ప్రక్రియను వంద శాతం పూర్తి చేసి నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయులు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పావని ఎపిఓ చక్రవర్తి, జనాభా లెక్కల సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు..

# పోలవరం పరిహారంలో 'స్థానికత' మెలికతో నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు!

## సాంకేతిక లోపాలు, అధికారుల వైఫల్యాల భారాన్ని నిర్వాసితులపై నెడతారా
## ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరిగినా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదు!
## పల్లపు వెంకట్. సిపిఎం




**చింతూరు జూన్ 3 ప్రజాజ్యోతి** ఇక్కడే పుట్టాం.. ఇక్కడే పెరిగాం.. వరదల్లో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డాం.. ఇప్పుడు పరిహారం అడిగితే స్థానికత నిరూపించుకోమంటారా?" అంటూ పోలవరం నిర్వాసితులు కన్నీరుమున్నీరవుతుంటే ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు. వెంకట్, జిల్లా కమిటి సభ్యులు సీసం. సురేష్ తీవ్రంగా ఖండించారు. పత్రికలలో వచ్చిన కథనాల ప్రకారం 2022లో వచ్చిన గోదావరి, శబరి నదుల వరదల వల్ల చింతూరు డివిజన్‌లోని 32 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అప్పట్లో వాలంటీర్ల ద్వారా మొబైల్ యాప్ ఆధారంగా కుటుంబ వివరాల నమోదు (ఎస్ ఇ ఎస్ సర్వే) చేశారు. కానీ, సర్వే సమయంలో ఉపాధి కోసం వలస వెళ్లిన వారిని, వరదల వల్ల తాత్కాలికంగా ఇళ్లు వదిలి వెళ్లిన వేలాది మందిని జాబితా నుండి తొలగించారు. ఇప్పుడు విడుదల చేసిన రెండు జాబితాల్లోనూ అర్హులైన వేలాది మంది పేర్లు లేకపోవడం అధికారుల, సాంకేతిక పరిజ్ఞానం యొక్క వైఫల్యమేనని సిపిఎం స్పష్టం చేస్తోంది. 2013 భూసేకరణ చట్టం (లార్ యాక్ట్ , 2013) ఏం చెబుతోంది. "భూసేకరణ, పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం – 2013" (రైట్ టూ ఫెయిర్ కాంపిన్సేషన్ అండ్ ట్రాన్సపారెన్సీ ఇన్ ల్యాండ్ యాకక్విసిషన్ , రెహబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ యాక్ట్ , 2013) ప్రకారం ముంపునకు గురయ్యే ప్రాంతంలో నివసించే ప్రతి ఒక్కరికీ (భూమి ఉన్నా లేకపోయినా, కేవలం జీవనోపాధి కోల్పోయినా) పునరావాస ప్యాకేజీ (ర్ ఆర్) అందించడం ప్రభుత్వ బాధ్యత. సర్వే సమయంలో నిర్వాసితుడు గ్రామంలో అందుబాటులో లేడనే ఒకే ఒక్క కారణంతో చట్టబద్ధమైన హక్కును కాలరాయడం నేరం అవుతుందని వారు అన్నారు. సాంకేతిక లోపాలు – నిర్వాసితులపై శిక్షా యాప్ ఆధారిత సర్వే లోపాలు: 2022లో నెట్‌వర్క్ సరిగ్గా లేని ఏజెన్సీ ప్రాంతాల్లో వాలంటీర్ల యాప్ ద్వారా చేసిన సోషియో–ఎకనామిక్ సర్వే (ఎస్ ఈ ఎస్) లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయి. బయోమెట్రిక్ లోపాలు, డేటా మిస్సింగ్, సర్వర్ డౌన్ వంటి కారణాల వల్ల వేలాది మంది డేటా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. భౌగోళిక సరిహద్దుల నిర్లక్ష్యం:ముంపు గ్రామాల సరిహద్దులను (ఎఫ్ ఆర్ ఎల్ – ఫుల్ రిజర్వాయిర్ లెవెల్ ) శాస్త్రీయంగా నిర్ధారించకుండా, కేవలం ఆన్‌లైన్ డేటాను మాత్రమే నమ్ముకోవడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న అసలైన బాధ్యులకు అన్యాయం జరుగుతోంది. దరఖాస్తులను పరిశీలించడానికి 6 నెలల సమయం పడుతుందని చెప్పడం నిర్వాసితులను మానసిక క్షోభకు గురిచేయడమే అవుతుంది. 'స్థానికత' నిర్ధారణకు రెవెన్యూ, పోలీస్ విచారణ ఎందుకు నిర్వాసితుల స్థానికతను నిరూపించడానికి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంతో విచారణ జరిపించాలనుకోవడం నిర్వాసితులను నేరస్థుల్లా చూడటమే. గ్రామ సభల తీర్మానాలే పరమావధిగా ఉండాలి. పంచాయతీ రాజ్ చట్టం మరియు 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో 'గ్రామసభ' సర్వోన్నతమైనది. గ్రామంలో ఎవరు ఉంటున్నారో అక్కడి ప్రజలకు, గ్రామ పెద్దలకు తెలుసు. కాబట్టి పోలీస్ విచారణలు ఆపి, గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించాలి. ప్రాజెక్ట్ డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీ (పిడిఎఫ్) నిర్ధారణలో మోసం: అధికారుల లెక్కల ప్రకారం కేవలం 10,883 మంది మాత్రమే పిడిఎఫ్ లో ఉన్నట్లు చూపుతున్నారు. కానీ వాస్తవంగా ముంపునకు గురవుతున్న జనాభా అంతకంటే రెట్టింపు ఉంది. ఉపాధి కొరకు వలస వెళ్లిన వారిని మినహాయించడం చట్టవిరుద్ధం. చట్టం ప్రకారం వలస వెళ్లిన కూలీలకు కూడా పునరావాసం కల్పించాలి. 2027 ఫిబ్రవరి నాటికి పునరావాస కేంద్రాలకు తరలిస్తామని చెబుతున్న అధికారులు, అంతకంటే ముందే అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జి .ఓ .ఎమ్మెస్ . నెంబర్ . 68 (లాండ్ అక్విజిషన్ ఆర్డర్) మరియు 2013 చట్టం ప్రకారం ముంపు బాధితులందరికీ ఒకే విడతగా రూ.10 లక్షల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ, ?సాంకేతిక లోపాలున్న యాప్ డేటాను పక్కన పెట్టి, భౌతిక పరిశీలన (ఫిసికల్ వెరిఫికేషన్) గ్రామ సభల ఆమోదం ద్వారా కొత్త జాబితాను తక్షణమే సిద్ధం చేయాలనీ,?దరఖాస్తుల పరిశీలన పేరుతో 6 నెలల కాలయాపన చేయకుండా, యుద్ధప్రాతిపదికన ప్రత్యేక అధికారులను నియమించి నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలనీ, ఏ ఒక్క నిర్వాసిత కుటుంబానికి అన్యాయం జరిగినా, చింతూరు ప్రాజెక్ట్ ఆఫీస్ (ఐ టీ డి ఎ) ముట్టడి మరియు రహదారుల దిగ్బంధనానికి సిపిఎం వెనకాడదనీ వారు హెచ్చరించారు. రాజకీయ నాయకులు, పార్టీలు, ఆదివాసి సంఘాలు, మేధావులు సర్వస్వం కోల్పోతున్న ఈ ప్రాంత ప్రజల పక్షాన నిలబడాలని సిపిఎం పిలుపునిస్తోంది. అధికారులు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి చట్ట ప్రకారం నడుచుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతుల నిరసన ప్రదర్సనను విజయవంతం చేయాలి

- రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరరెడ్డి.......



**చాగలమర్రి , జూన్ 03 (ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె మార్కెట్ యార్డు పరధిలోని భూమిని టిడిపి కార్యాలయం కోసం కేటాయించడంపై ఈ నెల 10న నంద్యాలలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతుల నిరసన ప్రదర్శన కు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని భారత్ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరరెడ్డి,జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డిలు పిలుపు నిచ్చారు. చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు వద్ద మంగళవారం నిరసన ప్రదర్శన కరపత్రాలను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ నూనెపల్లె మార్కెట్‌యార్డు పరధిలోని సుమారు 2 ఎకరాల భూమిని సంవత్సరానికి ఎకరాకు కేవలం రూ వెయ్యి రూపాయల చొప్పున 33 ఏళ్ళకు లీజుకు ఇస్తూ జీఓఎంఎస్ నెం 207 ఇవ్వడం దారుణమన్నారు. రైతులు ఉత్పత్తులను నిలువ చేసుకోవడానికి మార్కెట్ యార్డు లో స్థలం లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మార్కెటింగ్ శాఖకు కేటాయించిన భూమిని రాజకీయ కార్యాలయాలకు మల్లించడం రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే అన్నారు. ప్రజాప్రయోజనాలు,రైతుల కోసం కేటాయించిన భూములు ప్రైవేట్ సంస్థలకు,వ్యక్తులకు కేటాయించరాదని అత్యున్నతమైన సుప్రీంకోర్టు,హైకోర్టులు తీర్పులిచ్చాయన్నారు. మార్కెట్‌యార్డు భూమిని రైతుల ప్రయోజనాలకే పరిమితం చేస్తూ ఉత్వరులు జారీ చేసి,జీఓఎంఎస్ 207 ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండు చేసారు.ఈ లీజు రద్దుకై భారత్ కిసాన్ సంఘ్ న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తుందని వారు తెలియజేసారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కుటుంబానికి పోలీస్ శాఖ అండ



**బాపట్ల జూన్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న కందుకూరి కోటేశ్వరరావు మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.జిల్లా ఏర్పాటైనప్పటి నుంచి పోలీస్ బ్యాండ్‌లో సేవలందిస్తున్న కోటేశ్వరరావు మరణవార్త తెలుసుకున్న ఎస్పీ, మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.15 వేల నగదు సహాయాన్ని అందజేసి, పోలీస్ శాఖ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# సహాయ నిరాకరణలో అధికారులు నేతల ఒత్తిళ్లు

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం ఇప్పుడు పల్లెల్లో తీవ్ర పొలిటికల్ హీట్ పుట్టిస్తోంది. ఎన్నికల హామీలలో భాగమైన 'ఆరు గ్యారంటీలలో' ఒకటైన ఈ పథకం కింద సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. పథకం ఉద్దేశం అద్భుతమైనదే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మాత్రం గ్రామాల్లో లొల్లికి, అధికార పార్టీలోనే అంతర్గత విభేదాలకు వేదికగా మారుతోంది. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి సగటున 3,500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. అయితే, గ్రామాల వారీగా చూస్తే ఒక్కో పంచాయతీకి కేవలం 30 నుండి 40 ఇళ్లు మాత్రమే కోటాగా వస్తున్నాయి. కానీ, ప్రతి పల్లెలోనూ దరఖాస్తు చేసుకున్న ఆశావహుల సంఖ్య వేలల్లో ఉండటంతో అసలు సమస్య మొదలైంది. గ్రామంలో అర్హులైన నిరుపేదలు వందల సంఖ్యలో ఉంటే, కేటాయించిన అరకొర ఇళ్లను ఎవరికి ఇవ్వాలో తెలియక స్థానిక అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు తలలు పట్టుకుంటున్నాయి.గ్రామ సభల ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక లీడర్లు, మండల స్థాయి నేతలు తమ అనుచరులకు, ఎన్నికల్లో తమ కోసం పనిచేసిన కేడర్‌కే ఈ ఇళ్లను కేటాయించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు, అర్హుల జాబితాలో అనర్హులు ఉంటే రేపు విపక్షాలు రచ్చ చేస్తాయనే భయంతో అధికారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. కొన్ని చోట్ల నేతల గొడవలు భరించలేక అధికారులు గ్రామ సభలను వాయిదా వేస్తున్న ఉదంతాలు లోకల్ మీడియాలో హెడ్‌లైన్స్‌గా మారుతున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల కోటా పంచాయతీ కాస్తా కాంగ్రెస్ పార్టీలోనే తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సీనియర్ నేతలకు, ఇటీవలే పార్టీలోకి వచ్చిన కొత్త నేతలకు మధ్య ఇళ్ల కోటా పంపకాలపై విభేదాలు భగ్గుమంటున్నాయి. ఎన్నికల్లో కష్టపడి పార్టీని గెలిపించిన మాకు కాకుండా, మొన్నటికి మొన్న వచ్చిన వారికి ఎక్కువ ఇళ్ల కోటా ఎలా ఇస్తారు?" అంటూ పాత కాంగ్రెస్ క్యాడర్ తిరుగుబాటు బావుటా ఎగురవేస్తోంది. ఈ అంతర్గత గ్రూపు తగాదాలు కొన్ని గ్రామాలలో బాహాబాహీ తలపడేంత వరకు వెళ్లడం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. గ్రామాల్లో సాగుతున్న ఈ గందరగోళాన్ని ప్రతిపక్షాలు రాజకీయంగా వాడుకోవడానికి సిద్ధమవుతున్నాయి. అర్హులైన పేదలను కాదని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే 5 లక్షల రూపాయల సాయం అందిస్తున్నారంటూ వారు పల్లెల్లో ప్రచారానికి తెరలేపారు. గ్రామ సభల్లో నిరసనలు తెలపడం, అర్హుల జాబితాను సవరించాలంటూ కలెక్టరేట్ల ముట్టడికి ప్లాన్ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామీణ ఓటర్లను సమీకరించే పనిలో పడ్డాయి.ఈ అసంతృప్తిని చల్లార్చేందుకు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రంగంలోకి దిగారు. తొలి ఏడాదిలోనే ప్రభుత్వం వేలాది ఇళ్లను పూర్తి చేసిందని, ప్రతి జిల్లాకు అదనంగా మరో 5 వేల ఇళ్లను మంజూరు చేస్తూ రెండో విడతను కూడా వేగవంతం చేస్తామని ఆయన ప్రకటిస్తున్నారు. ఒకే విడతలో అందరికీ ఇళ్లు ఇవ్వడం అసాధ్యమని, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కుతుందని స్థానిక నేతలకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. "ఇందిరమ్మ ఇళ్లు" పథకం కాంగ్రెస్ ప్రభుత్వానికి మైలేజీ తేవాల్సిన స్కీమ్ అయినప్పటికీ, పంపిణీలో జరుగుతున్న వ్యూహాత్మక లోపాల వల్ల అది గ్రామాల్లో అసంతృప్తికి కారణమవుతోంది. కోటా తక్కువగా ఉండటం వల్ల లబ్ధి పొందిన ఒక్కరి కంటే, లబ్ధి పొందని వంద మందిలో వచ్చే వ్యతిరేకతే ఎక్కువగా కనిపిస్తోంది. మరి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపే ఈ 'ఇళ్ల కోటా' వివాదాన్ని కాంగ్రెస్ అధిష్టానం ఎలా చక్కదిద్దుతుందో, క్యాడర్‌ను ఎలా శాంతింపజేస్తుందో చూడాలి.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య




దువ్వూరు,జూన్03 (ప్రజా జ్యోతి) మండల పరిధిలో మూడిండ్లపల్లె గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశా ల్లో విద్యార్థుల తల్లిదం డ్రుల తో బడి పండుగ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమ ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులకు ప్రభుత్వం చాలా సదుపాయలు కల్పిస్తున్నాయని పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆవుల వెంకట సుబ్బారెడ్డి, మంచాల రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యా యులు రమేష్ బాబు, ఈశ్వరయ్య మరియు విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

# రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

**హైదరాబాద్ :** తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు.సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు జీసీసీ హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

# టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతించిన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు

**హైదరాబాద్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం 'పెద్ది' ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతించిన సంగతి తెలిసిందే. ఈ ఇరు రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు రాంచరణ్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: "తెలుగు సినిమా పరిశ్రమకు నిరంతరం మద్దతు, ప్రోత్సాహం అందిస్తున్న గౌరవనీయులైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని రామ్ చరణ్ పేర్కొన్నారు.

# కౌతాళంలో టిడిపి క్లస్టర్ స్థాయి సమావేశం



**కౌతాళం జూన్ 03 ప్రజా జ్యోతి** బుధువారం రోజున కౌతాళం టౌన్ టీడీపీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు అనుగుణంగా మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్య సూచనల మేరకు,క్లస్టర్ ఇంచార్జ్, మరియు,సొసైటీ చైర్మన్ అల్లూరు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో కౌతాళం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యూనిట్ ఇంచార్జ్, మరియు బూతు ఇంచార్జ్ సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది.క్లస్టర్ ఇంచార్జ్ వెంకటపతి రాజు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఈ నెలలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంపై చర్చించారు. ప్రతి ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు కావాలని, ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు సూచించారు.అలాగే బిఎల్ఓ అధికారులతో సమన్వయం చేసుకొని యూనిట్ సభ్యులు,మరియు బూత్ ఇన్చార్జులు ఇంటింటికి వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేయాలని చెప్పారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటరు నమోదు మరియు వెరిఫికేషన్ అత్యంత కీలకమని,ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని పనిచేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, యూనిట్ ఇంచార్జ్ బూతు ఇన్చార్జిలు సభ్యులు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,గిరి, ముకన్న,రమేష్,వలి, గొట్టయ్య,తాయన్న, ఈరన్న,రేవన్న, వన్నూర్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ శ్రామికుల సంఖ్య పెంచండి



**దువ్వూరు, జూన్ 03 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మం డల పరిషత్ కార్యాల యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహా యకులు, సాం కేతిక సహా య కులతో బుధ వారం ఏపీఓ లక్ష్మి నారా యణ సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికుల సంఖ్య,సరాసరి వేతనం పెంచాలని తెలిపారు. అదేవిదంగా 2026-27 సంవత్సరం నకు పండ్ల తోటలు పెంపకం మరియు పూల మొక్కల పెంపకం కొరకు సన్న, చిన్న కారు రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసి ఇందిరా ప్రియాంక మరియు టెక్నీకల్ అసిస్టెంట్ లు,ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి "కౌన్సిలింగ్" ఇవ్వండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.**

భూతగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వం వహిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు "కౌన్సిలింగ్" నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కెయూసి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ఏసిపి నర్సింహరావు, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పాగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికాలికారు. పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, స్టోర్, కేసు ప్రాపర్టీగదులు, స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులను పరిశీలిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా వున్న రౌడీ షీటర్లు, అనుమానితులు ఎవరు, ప్రస్తుతం వాళ్ళు ఎలావున్నారు..ఏం చేస్తున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీ షీటర్లతో పాటు బెదిరింపులకు పాల్పడే వారికి ప్రత్యేక "కౌన్సిలింగ్" ఇవ్వాలని, రౌడీ షీటర్లపట్ల సానుభూతి ధోరణి ప్రదర్శించవద్దని, యాక్టివ్‌గా వున్న రౌడీపై నజర్ పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ముఖ్యంగా



స్థానికంగా వున్న సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేషన్ ఎస్.ఐలు అప్పగించిన సెక్టార్ పరిధిలో నేరాల నియంత్రించడంతో పాటు, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్.ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్‌కుమర్, రాజమౌళి పాల్గొన్నారు.

# భారీ ఫ్లైఓవర్ కోసం సర్కార్ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో భారీ ఫ్లైఓవర్ నిర్మించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎల్‌బీ నగర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మార్గంలో.. ఇప్పటికే చాలా ఫ్లైఓవర్లు నిర్మించగా.. తాజాగా మరొకటి నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. ఈ 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.416 కోట్లను కూడా కేటాయించింది. త్వరలోనే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూసేకరణ పనులు చేపట్టేందుకు అధికారులు రెడీ అయ్యారు.విశ్వనగరంగా మారుతున్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ తగ్గించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లను గుర్తించి.. అక్కడ భారీ ఫ్లైఓవర్లను నిర్మిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా నగరంలో మరో ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఎల్‌బీ నగర్ జోన్‌లో రూ.416 కోట్లతో 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్ నగరంలోని తూర్పు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టీకేఆర్ కాలేజీ, గాయత్రీనగర్, మందమల్లమ్మ జంక్షన్ల మీదుగా నిర్మించనున్న ఈ ఫ్లైఓవర్ వల్ల ఎయిర్‌పోర్టు మార్గంలో ట్రాఫిక్ తగ్గనుంది.అంతేకాకుండా మీర్‌పేట్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం లభించనుండగా.. ఎల్‌బీ నగర్ నుంచి పాతబస్తీ వైపు ప్రయాణం కూడా మరింత సులభతరం కానుంది. త్వరలోనే భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్ పనులు ప్రారంభం కానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఎల్‌బీ నగర్ జోన్‌లో రూ.416 కోట్ల వ్యయంతో ఈ 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.టీకేఆర్ కాలేజీ జంక్షన్, గాయత్రీనగర్ జంక్షన్, మందమల్లమ్మ జంక్షన్‌ల మీదుగా ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. హైదరాబాద్ సిటీ



ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు కింద ఈ పనులను ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) టర్న్‌కీ విధానంలో కేఎన్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ చేపట్టనుంది. ఎల్బీ నగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లే మార్గంలో ప్రస్తుతం ఈ 3 జంక్షన్ల వద్ద తీవ్రంగా ట్రాఫిక్ రద్దీ నెలకొంటోంది. మరీ ముఖ్యంగా గత 10 ఏళ్లలో మీర్‌పేట్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ వంటి ప్రాంతాల్లో జనాభా గణనీయంగా పెరగడంతో పాటు.. వాహనాల రాకపోకలు కూడా భారీగా పెరిగాయి. దీంతో ఈ ప్రాంతాల నుంచి నగరానికి వెళ్లే ప్రయాణికులతో నిత్యం ఆ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయితే నగర తూర్పు భాగాన్ని విస్తరించిన దక్షిణ ప్రాంతాలతో అనుసంధానం చేయడంలో కీలక పాత్ర పోషించనుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. మీర్‌పేట్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయని చెబుతున్నాయి. అలాగే ఎల్‌బీ నగర్ జంక్షన్ నుంచి సంతోష్‌నగర్ మీదుగా పాతబస్తీ వైపు వెళ్లే ప్రయాణికులకు కూడా ప్రయాణ సమయం భారీగా తగ్గే అవకాశం ఉందని వెల్లడిస్తున్నాయి.మున్సిపల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లైఓవర్‌కు సంబంధించి.. త్వరలోనే భూసేకరణ, విద్యుత్ లైన్లు, నీటి పైపులు వంటి యుటిలిటీ షిఫ్టింగ్ పనులను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే నగర తూర్పు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# ట్రాఫిక్ చలాన్లపై బిగ్ అప్‌డేట్.. నెల రోజులే గడువు, త్వరపడండి

**హైదరాబాద్ :** ట్రాఫిక్ చలాన్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాహనదారులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని తేల్చి చెప్పింది. ఇందుకోసం నెల రోజుల గడువు ఇచ్చింది. నెల రోజుల తర్వాత వివరాలు నమోదు చేసుకోకపోయినా.. ట్రాఫిక్ చలాన్ పంపించినట్లుగానే భావిస్తామని స్పష్టం చేసింది. ట్రాఫిక్ చలాన్ల విషయంలో మరింత కఠిన వైఖరి అనుసరించడంలో భాగంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.రోడ్లపై ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు చలాన్‌లు విధించి.. వారిపై కొరఢా ఝుళిపిస్తూ ఉంటారు. అయితే కొంతమంది వాహనదారులపై అనేక ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నా.. పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతూ ఉంటారు. ఈ క్రమంలోనే కొందరు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు దొరికినప్పుడు వారి బండి నంబర్ ఆధారంగా చెక్ చేస్తే.. వేలల్లో ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉండటం మనం చూస్తూనే ఉన్నాం. చాలా మంది పోలీసులకు చిక్కకుండా.. ట్రాఫిక్ చలాన్లను కట్టకుండా.. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమిస్తూ.. ఫైన్లు కొండలా పేరుకుపోయే వరకు ప్రయాణిస్తూ ఉంటారు. అయితే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.ఇందులో భాగంగానే తెలంగాణలోని వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఇక నుంచి ట్రాఫిక్ చలాన్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పక్కాగా ఓనర్లకు చేరేలా తెలంగాణ రవాణా శాఖ సరికొత్త నిబంధనను అమలులోకి తీసుకొచ్చింది. ట్రాఫిక్ చలాన్లకు సంబంధించిన అలర్ట్స్‌ను ఎప్పటికప్పుడు పొందేందుకు ప్రతీ ఒక్కరూ తమ వివరాలను వెంటనే వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసుకోవాలని స్పష్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతీ ఒక్క వాహనదారుడు తమ మొబైల్ నంబర్, వాట్సాప్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వంటి వివరాలను నెల రోజుల్లోగా కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ అయిన వాహన్ (లజీస్త్రజీని.జూజీతీతిలజీస్త్రజీని.ఐనీల.తిని లో తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసింది.ఇక ప్రభుత్వం ఇచ్చిన నెల రోజుల గడువు ముగిసిన తర్వాత.. వాహన్ పోర్టల్‌లో నమోదై ఉన్న సెల్ నంబరు, ఈ-మెయిల్‌కు ఎస్ఎంఎస్, వాట్సాప్, మెయిల్ ద్వారా ట్రాఫిక్ చలాన్లను సంబంధిత వాహన యజమానికి పంపిస్తారు. ఇలా పంపిన ట్రాఫిక్ చలాన్లు.. వారికి అందినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. ఇంతకుముందు లాగా.. తమ ఫోన్‌కు ట్రాఫిక్ చలాన్ రాలేదని.. దానికి సంబంధించి మెసేజ్ కూడా రాలేదని.. అసలు తమ బండిపై ట్రాఫిక్ చలాన్ ఉందనే సమాచారం కూడా తమకు తెలియదని వాహనదారులు చలాన్లు తప్పించుకోవడానికి వీలు ఉండదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.గతంలో ఇలాంటి సాకులు చెప్పి.. కొందరు వాహనదారులు ట్రాఫిక్ చలాన్లు కట్టకుండా తప్పించుకునే వారని తెలిపాయి.

## ఘనంగా జన్మదిన వేడుకలు.



**ముత్తుకూరు జూన్ 3(ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ముత్తుకూరు మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. ముస్లిం మైనార్టీ నాయకులు ఆల్ మదీనా నిర్వాహకులు ఎస్.కె ఇందాదుల్లా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రూపాయల గంజాయి పట్టివేత



**ముగ్గురు వ్యక్తుల అరెస్ట్ చింతూరు జూన్ 3 ప్రజాజ్యోతి** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపారు. ఎస్ఐ కదనం ప్రకారం అక్రమ గంజాయి రవాణా కు సంబంధించి రాబడిన సమాచారం మేరకు ఒడిస్సా రాష్ట్రం నుండి చింతూరు మీదుగా హైదరాబాద్ వెళుతున్న ముగ్గురు వ్యక్తులని, నాలుగు కేజీలు గంజాయితో మోటు సెంటర్లో వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుకున్నామని తెలిపారు . ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని .పట్టుబడిన గంజాయి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని తెలిపారు . వారి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లో హోండా యాక్టివా స్కూటీ ను సీజ్ చేసి నట్లు తెలిపారు.

## వైస్సార్సీపీ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అబ్దుల్ వాహబ్



**దువ్వూరు, జూన్ 03 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రానికి చెందిన మూలపల్లె అబ్దుల్ వాహబ్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ని కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైసీపీ నాయకులు వివి స్వామి , నారపురెడ్డి , యనమల రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**గురు భాస్కర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

**అపదలో అండగా టీడీపీ.. గురు భాస్కర్‌కు ఆర్థిక సాయం**

**ప్రమాద బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు**

**వడ్డికాసులు చొరవతో గురు భాస్కర్‌కు సీఎం సహాయం**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామానికి చెందిన గురు భాస్కర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు విరగడంతో చికిత్స కోసం భారీగా ఖర్చులు అయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దొడియం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వడ్డికాసులు అండగా నిలిచి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయగా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ ఎమ్మెల్సీ (నారాయణరెడ్డి) గురు భాస్కర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గురు భాస్కర్ కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయానికి రాష్ట్ర ప్రభుత్వం, టీడీపీ నాయకులు వడ్డికాసులు మరియు మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అవసర సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,